# కర్నూలు । నంద్యాల
# వార్త

8 నవంబర్ 2025 | శనివారం | పేజీలు 4


## వందేమాతర గీతం.. జాతి నినాదం..!

**: వందేమాతరం 150 ఏళ్ల సంస్మరణోత్సవం**
**: జాతీయత భావంతో దేశాభివృద్ధికి కృషి చేయాలి**
**: కలెక్టర్ ఎ. సిరి**

**కర్నూలు, నవంబర్ 7, ప్రభాతవార్త:** వందేమాతరం గీతం 150 ఏళ్ల సంస్మరణోత్సవాన్ని పురస్కరించుకొని కర్నూలులోని కొండారెడ్డి బురుజు వద్ద వందేమాతర గీత ఆలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి మాట్లాడుతూ, "వందేమాతర గీతం భారత ఆత్మను ప్రతిబింబించిన నినాదం. అది ఒక జాతిని మేల్కొలిపిన శక్తి" అని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధులకు ఈ గేయం మనోబలాన్ని ఇచ్చిందని, సామాన్య ప్రజలను దేశభక్తులుగా మలిచిందని పేర్కొన్నారు. భారత మాత స్ఫూర్తిని ప్రతిబింబించే ఈ గీతం భారత ఐక్యత, వైవిధ్య సౌందర్యాన్ని ప్రపంచానికి చూపించిందని అన్నారు. 1875 నవంబర్ 7న బంకించంద్ర ఛటర్జీ రచించిన ఈ గేయం, భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణగా నిలిచిందని కలెక్టర్ గుర్తుచేశారు. ప్రతి పౌరుడు జాతీయత భావాన్ని పెంపొందించుకొని దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, సెట్కూరు సీఈవో డాక్టర్ వేణుగోపాల్, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనూరాధ, ఆర్ఐఓ లాలప్ప, మున్సిపల్ కమిషనర్ కార్యాలయ సిబ్బంది, ఎన్‌సీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, వివిధ విద్యాసంస్థల విద్యార్థులు మరియు ప్రజలు పాల్గొన్నారు.





## ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలి

**– నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు**
**– ఆదోని డీఎస్పీ హేమలత**

**ఆదోనిటౌన్, నవంబరు07, ప్రభాతవార్త;** ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నియమ, నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఆదోని డీఎస్పీ హేమలత అన్నారు. శుక్రవారం ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల హెచ్ఎంలు, ప్రిన్సిపాళ్లు, ఆటో డ్రైవర్లకు ప్రభుత్వ నియమ, నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మానవ తప్పిదాల వల్ల ప్రతిరోజూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. మద్యం సేవించి అతి వేగంగా వెళ్లడం, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమ, నిబంధనలు పాటించి వాహనాలను నడపాలన్నారు. లేనిపక్షంలో జరిమానాలతో పాటు జైలు శిక్ష విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐలు శ్రీరామ్, రాజశేఖర్‌రెడ్డి, రామలింగమయ్య, గౌస్, ఏఎంవీఐ అవేష్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ మోహన్‌రెడ్డి, డిప్యూటీ ఈఓ వెంకటరమణరెడ్డి, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల హెచ్ఎంలు, ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.



# చెరువులను పూర్తిస్థాయిలో.. నింపాలి

- హంద్రీ నీవా నీటితో అన్ని చెరువులను త్వరితగతిన నింపాలని సూచ..
- వ్యవసాయం, నీటి యాజమాన్యం, ఉపాధి హామీ వంటి అంశాలపై జడ్పీ సర్వసభ్య సమావేశం ..
- వలసలు అరికట్టేందుకు చర్యలు,
- పిల్లల కోసం సీజనల్ హాస్టల్ ఏర్పాటు సూచన





**కర్నూలు, ప్రభాతవార్త :** ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల్లో హంద్రీ నీవా నీటితో చెరువులను త్వరితగతిన పూర్తిస్థాయిలో నింపాలని జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో వ్యవసాయం, నీటి యాజమాన్యం, మత్స్యశాఖ, దేవాదాయ శాఖ తదితర అంశాలపై నిర్వహించిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో కర్నూలు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, ఇరు జిల్లాల జడ్పీటీసీలు, ఎంపీపీలు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ఉమ్మడి జిల్లాలో హంద్రీ నీవా నీటితో ఇప్పటివరకు ఎన్ని చెరువులు నింపారో అధికారులను అడిగి తెలుసుకున్నారు. 73 చెరువుల్లో 45 చెరువులు పూర్తిస్థాయిలో నింపబడ్డాయని, మిగిలినవి పాక్షికంగా నింపబడ్డాయని అధికారులు వివరించగా, అన్ని చెరువులను తక్షణమే నింపాలని ఆయన ఆదేశించారు. రబీ సీజన్‌లో రైతులకు శెనగ విత్తనాల పంపిణీపై సమీక్షించిన ఆయన, కర్నూలు, నంద్యాల జిల్లాలలో ఒక్కొక్కటిగా 12 వేల క్వింటాళ్ల విత్తనాలు పంపిణీ జరిగాయని తెలుసుకున్నారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని వ్యవసాయ అధికారులను సూచించారు. ఉపాధి హామీ పనుల కింద గ్రామాల్లో వలసలు అధికంగా ఉన్నాయని, తల్లిదండ్రులతో పాటు పిల్లలు కూడా వలసలు వెళ్తుండడం వల్ల వారివిద్య దెబ్బతింటుందని చైర్మన్ ఆందోళన వ్యక్తం చేశారు. వలసలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు పిల్లల కోసం సీజనల్ హాస్టల్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా, అవుకు, గోరుకల్లు రిజర్వాయర్ల నిర్వహణను సమయానుకూలంగా చేసి రబీకి సాగునీటి విడుదల సజావుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.

**రైతుల ఖాతాల్లోకి డబ్బు జమర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి :** మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన ఉల్లి పంటకు సంబంధించి రూ.10 కోట్లు ఇప్పటికే రైతుల ఖాతాల్లో జమ అయ్యాయని, మిగిలిన రూ.8 కోట్ల మొత్తాన్ని త్వరలోనే జమ చేయనున్నామని చెప్పారు. అలాగే రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రతి మంగళ, బుధ వారాల్లో "పొలం పిలుస్తోంది" అనే కార్యక్రమాన్ని నిర్వహించి, వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం, ప్రకృతి వ్యవసాయం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. పత్తి కొనుగోలుకు సంబంధించి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా తేమ శాతం 13 లేదా 14 శాతం ఉన్నా కూడా మిల్లులు కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. జిల్లాలో వలసలను నివారించేందుకు ఉపాధి హామీ పనుల కింద వలసలు వెళ్ళే ప్రజలకు స్థానికంగా పనులు కల్పిస్తున్నామని, వారి పిల్లల కోసం సీజనల్ హాస్టళ్లు ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు.

**నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ...** ఎన్హెచ్-340సి హైవే నిర్మాణం కారణంగా బ్రాహ్మణకొట్కూరు-దిగువపాడు ప్రాంత రైతులకు దాదాపు 2,500 ఎకరాల పొలాలకు రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని సభ్యులు అడిగిన ప్రశ్నకు, తగిన పరిష్కార చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. మిడ్తూరు మండలం జెడ్పీటీసీ సూచించిన జలకనూరు, మద్దిలేరు వాగు మరమ్మత్తుల కోసం రూ.44 లక్షలు మంజూరు..

• వివరాలు 2లో

## వి కావేరి ట్రావెల్స్ యజమాని అరెస్టు

**: బస్సు దగ్ధం కేసులో ఎ2 ముద్దాయిగా వేమూరి వినోద్ కుమార్**

**కర్నూలు, నవంబర్ 7, ప్రభాతవార్త :** ట్రావెల్స్ బస్సు దగ్ధం కేసులో వేమూరి కావేరి ట్రావెల్స్ యజమాని వేమూరి వినోద్ కుమార్ ను శుక్రవారం కర్నూలు పోలీసులు అరెస్టు చేశారు. 2025 అక్టోబర్ 24వ తేదీ తెల్లవారుజామున 3 గంటల సమయంలో కర్నూలు జిల్లా ఉలిందకొండ పీఎస్ పరిధిలోని కల్లూరు మండలం చెట్లమల్లాపురం గ్రామం వద్ద 44వ జాతీయ రహదారిపై చోటుచేసుకున్న వి కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో 19 మంది మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై బస్సు డ్రైవర్ మరియు యజమాని మీద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు, విచారణలో భాగంగా మొదటి నిందితుడు మిరియాల లక్ష్మయ్యను అక్టోబర్ 28న అరెస్ట్ చేశారు. విచారణాధికారి పత్తికొండ డీఎస్పీ వెంకట రామయ్య నేతృత్వంలో దర్యాప్తు కొనసాగగా, ఈ కేసులో రెండవ ముద్దాయి అయిన వి కావేరి ట్రావెల్స్ బస్సు యజమాని వేమూరి వినోద్ కుమార్‌ను శుక్రవారం ఉదయం 7.30 గంటలకు కర్నూలు పోలీసులు అరెస్ట్ చేశారు. దర్యాప్తు కొనసాగుతున్నదని, మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించనున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## భక్తాగ్రేసరుడు.. కనకదాసు..!

**: నవంబరు 8 కనకదాసు జయంతి**
**: కనకదాస జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించిన ఏపి ప్రభుత్వం**

**పరమ భక్తుడు, తత్వవేత్త, సంగీతకారుడు, కవి, స్వరకర్త.. కనకదాసు. ఆయన కర్ణాటక రాష్ట్రం హావేరీ జిల్లా, బాడా గ్రామంలో 1509 సంవత్సరంలో కార్తిక బహుళ చవితి నాడు జన్మించాడు. తల్లిదండ్రులు బీరప్ప, బాచమ్మ దంపతులు. ఆయన రచించిన కీర్తనలు ఎంతో ప్రాచుర్యం పొందాయి. ఆ కీర్తనల్లోని తాత్విక భావాలు సాధారణ ప్రజానీకానికి కూడా అర్థమయ్యేలా సరళ భాషలో ఉండటం విశేషం.**



**కర్నూలు నవంబర్ 07, ప్రభాతవార్త ప్రతినిధి :** కనకదాసు అసలు పేరు తిమ్మప్ప నాయకుడు. చిన్న వయసులోనే వేదాంత ధోరణిని అలవరచుకుని మహా భక్తుడయ్యాడు. నరసింహ స్తోత్రం, మోహన తరంగిణి, నలచరిత్ర, హరిభక్తిసార తదితర భక్తి గ్రంథాలు రచించాడు. కనకదాసుకు ఉడిపితో ప్రత్యేక అనుబంధం ఉంది. వ్యాస రాయ స్వామిజీ అభ్యర్థన మేరకు కనకదాసు ఉడిపికి వెళ్లాడు. అస్పృశ్యత పేరుతో కొన్ని కులాలను హీనంగా చూసే కాలమది. కనకదాసు ఆలయంలోకి వెళ్లాలని ప్రయత్నించగా పూజారులు అనుమతించలేదు. వ్యాసరాయ స్వామిజీ చెప్పినప్పటికీ ఫలితం లేకపోయింది. దాంతో గుడి బయటే భక్తి పారవశ్యంతో శ్రీకృష్ణ కీర్తనలు గానం చేశాడు. అలా కొన్ని వారాలపాటు ఆలయం వెలుపలే కాలం గడిపాడు. ఒక రోజు ఆలయ ప్రహరీ గోడకు పగులు ఏర్పడింది. పగులు గుండా స్వామిని దర్శించుకున్నాడు. విగ్రహం కనకదాసు వైపు తిరిగినట్లు కనిపించింది. ఉడిపి దేవాలయం తూర్పు ముఖంగా ఉన్నప్పటికీ.. కృష్ణుడి విగ్రహం మాత్రం పడమర ముఖంగా దర్శనమిస్తుంది. కనకదాసు భక్తి గోడను బీటలు పడేలా చేసి దైవాన్ని తన దిక్కుకు మళ్లించుకుందని చెబుతారు. ఆ మహా భక్తుడి జయంతిని సెలవుదినంగా ప్రకటించి, పండుగ నిర్వహిస్తుంది కర్ణాటక ప్రభుత్వం.

**ఏపి రాష్ట్ర వ్యాప్తంగా జయంతి వేడుకలు నిర్వహించాలి..!**

భక్త కనకదాస జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ నెల 8వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఈ వేడుకలను ఘనంగా జరపాలని నిర్ణయించినట్లు బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. ఈమేరకు ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసిందని ఆమె వెల్లడించారు. కేవలం ఒకచోటే కాకుండా, అన్ని జిల్లాల్లోనూ భక్త కనకదాస జయంతిని పండుగ వాతావరణంలో నిర్వహించాలని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేసినట్లు సవిత వివరించారు.

## జుమ్మలదిన్నెలో.. ప్రబలిన చికున్‌గున్యా..?

- హుటాహుటిన గ్రామంలో మెడికల్ క్యాంపు..
- వైరల్ ఫీవర్ అంటున్న వైద్యాధికారులు..
- ఎంఎల్‌సి చెప్పితేనే గానీ తెలుసుకోలేని వైద్యసిబ్బంది..







**జుమ్మలదిన్నె (కోసిగి), నవంబరు 7, ప్రభాతవార్త :** కోసిగి మండలంలోని జుమ్మలదిన్నె గ్రామంలో చికున్‌గున్యా వ్యాది ప్రబలింది.. గ్రామంలోని ప్రతి ఒక్కరికి కీళ్ల నొప్పులు, కాళ్లనొప్పులతో బాధపడుతున్నారు..అయితే వైద్యాధికారులు మాత్రం ఇది వైరల్ ఫీవర్ అంటూ దాటవేస్తున్నారు.. ఇదే గ్రామానికి చెందినఎంఎల్‌సి బిటి.నాయుడు దృష్టికి వెళ్లడంతో ఆయన వైద్యాధికారులకు తెలియజేసి తన గ్రామంలో మెడికల్ క్యాంపును ఏర్పాటు చేసిగ్రామస్తులకు చికిత్సలను అందించాలని ఆదేశించడం జరిగింది.. దీంతో ఆదోని డివిజన్ డిప్యూటి డిఎంహెచ్‌వో డాక్టర్ రఘురామిరెడ్డి,కోసిగి మెడికల ఆఫీసర్ ఇబ్రాహీమ్, తహశీల్దార్ వేణుగోపాల్, డిప్యూటి ఎంపిడీవో ఈశ్వరయ్యలు వైద్య సిబ్బందితో జుమ్మలదిన్నె గ్రామానికి హుటాహుటిన వెళ్లారు..గ్రామంలో ప్రతి ఇంటింటికి తిరిగి చికిత్సలు చేయడంతో పాటు రక్త నమూనాలు సేకరించారు.. గ్రామంలోనే మెడికల్ క్యాంపును ఏర్పాటు చేసి అందరిని పరీక్షించారు..డిప్యూటి డిఎంహెచ్‌వో రాఘురామిరెడ్డితో పాటు..

• వివరాలు 2లో

## జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం

**: ప్రజల్లోఅవగాహనపెంపొందించడమే ప్రధాన లక్ష్యం - డా. ప్రకాష్**

**కర్నూలు, హాస్పిటల్ నవంబర్ 7, ప్రభాతవార్త :** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్‌లో జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు, వైద్యులు, సిబ్బంది మరియు రోగులు పాల్గొన్నారు. ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డా. ప్రకాష్ మాట్లాడుతూ, క్యాన్సర్‌ను త్వరిత గుర్తింపు మరియు సమయానికి చికిత్స ద్వారా నివారించవచ్చని, ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని పేర్కొన్నారు. ఆసుపత్రి సూపరిండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి ఆరోగ్య పరీక్షల ప్రాధాన్యతను తెలియజేయడానికి ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. కర్నూలు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. చిట్టి నరసమ్మ మాట్లాడుతూ, వివిధ రకాల క్యాన్సర్‌లు, వాటి లక్షణాలు, నివారణ చర్యలపై నిపుణులు అవగాహన కల్పించారని, అలాగే క్యాంపస్‌లో అవగాహన ర్యాలీ నిర్వహించారని చెప్పారు. కార్యక్రమంలో డా. హేమనలిని, డా. వెంకటరమణ, డా. ఉమా మహేశ్వర రెడ్డి, డా. శివ బాల, డా. బాలాజీ, డా.నాగరాజు, డా.సాయి మాధురి, డా.కిరణ్‌కుమార్ తదితర వైద్యులు పాల్గొన్నారు. ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం కూడా ఈ సందర్భంగా నిర్వహించారు





## ట్రాఫిక్ నియంత్రణకు సహకారం.. అభినందనీయం..!

**: నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ..**
**: బుధవారపేట మలుపు దుకాణదారులకు చెక్కు అందజేత ..**
**: సామరస్యంగా ఆమోదయోగ్యం సమస్య పరిష్కారం**





**కర్నూలు నవంబర్ 07 ప్రభాతవార్త ప్రతినిధి :** నగరంలోని బుధవారపేట, మెడికల్ కాలేజీ వద్ద మలుపు విస్తరణకు షాపులను స్వచ్ఛందంగా తొలగించడం ద్వారా షాషా మసీదు కమిటీ సభ్యుల సహకారం అభినందనీయమని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ పేర్కొన్నారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి కమిషనర్ క్యాంపు కార్యాలయంలో కమిటీ సభ్యులకు భవన నష్ట పరిహార చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలోని బుధవారపేట వద్ద ట్రాఫిక్ అంతరాయం కారణంగా దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్య పరిష్కారం కోసం రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని తెలిపారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం గత నెల 17వ తేదీ ఇచ్చిన ఆదేశాల ప్రకారం, 4.75 సెంట్ల స్థలంలో ఉన్న 7 షాపులకు రూ.27,11,994/ విలువైన చెక్కులు అందజేశామని, యాజమాన్య హక్కులను సమర్పించిన తర్వాత టిడిఆర్ బాండ్లను కూడా త్వరితగతిన జారీ చేస్తామని పేర్కొన్నారు. ఈ నిర్ణయాన్ని "చారిత్రాత్మక మలుపు"గా అభివర్ణించిన కమిషనర్, నగరాభివృద్ధిలో భాగంగా సామరస్యంగా సమస్య పరిష్కారానికి సహకరించిన మసీదు కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ సిటీ ప్లానర్ బి. వెంకటరమణ, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ అంజాద్ బాష, బిల్డింగ్ ఇన్స్పెక్టర్ దివాకర్, అకౌంట్స్ ఆఫీసర్ చండి ప్రసాద్, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మన్సూర్ అలీ ఖాన్, కార్పొరేటర్ జుబేర్, అలాగే ముత్తవల్లి అజాం, అబ్బాస్, హమీద్, రజాక్, మహబూబ్ పీర్, మునావర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు..!

**: ఎవరైనా మద్యం తాగి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదు..**
**: డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబడిన ముగ్గరికి నెల రోజుల జైలుశిక్ష**
**: కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**





**కర్నూలు నవంబర్ 07 ప్రభాతవార్త ప్రతినిధి :** రోడ్డు ప్రమాదాల నివారణకు కర్నూలు పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేశారని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శుక్రవారం తెలిపారు. మద్యం తాగి వాహనం నడపడం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతు న్నాయని పోలీసులు పలు ప్రాంతాల్లో డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారికి ఇదివరకు జరిమానాలతో పాటు కొద్ది రోజులు మాత్రమే జైలుశిక్ష ఉండేదన్నారు .ఇప్పటినుండి ఎవరైనా మద్యం తాగి వాహనాలు నడిపితే అటువంటి వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు 1 నెల రోజుల పాటు జైలు శిక్ష ఉండే విధంగా గట్టి చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు. గత ( 2025 జనవరి నుండి అక్టోబర్ 31 వరకు ) 10 నెలలో7,488 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేశామ న్నారు.ఇటీవల కర్నూలు ట్రాఫిక్ పోలీసుస్టేషన్ లో డ్రంకెన్ డ్రైవ్ క్రింద కేసులు నమోదు చేశారు. కోర్టులో హాజరు పరచడంతో కోర్టు వారు జరిమానా విధించారు. కోర్టుకు జరిమానా చెల్లించక పోవడంతో ముగ్గురికి నెల రోజుల పాటు జైలు శిక్ష విధించడం జరిగిందన్నారు.



## ఆలూరు వైకాపా జడ్పిటీసి.. బిజెపిలో చేరిక..!

**ఆలూరు,నవంబరు 7,ప్రభాతవార్త:** ఆలూరు మండల జడ్పిటిసి ఏరూరు శేఖర్‌తో పాటు అరికెర సర్పంచ్ నాగరాజు, మార్కెట్ యాఆర్డు మాజీ చైర్మన్ గుమ్మనూరు నారాయణ ఆధ్వర్యంలో విజయవాడలో బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాదవ్ సమక్షంలో శుక్రవారం పార్టీలో చేరడంతో ఆయన వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వీరందరు వైయస్సార్సిపి కోసం కష్టపడ్డారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక వైఎస్సా ఆర్‌సిపి పార్టీ కార్యాకలాపాలలో పాల్గొన కుండా దూరంగా ఉంటున్నారు. బిజెపి పట్ల ఆకర్షితులై చేరినట్లు వారు తెలిపారు. దీంతో ఆలూరు నియోజకవర్గంలో బిజెపి బలపడుతుందని చర్చించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి, బిజెపి జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ పరమ హంస తదితరులు పాల్గొన్నారు.



# క్యాన్సర్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం..!

– వైద్యాధికారి అమర్నాద్ రెడ్డి



**రుద్రవరం, నవంబరు 7, ప్రభాతవార్త:** దుమపానం, మద్యపానం, గుట్కా, ఖైనీ, పొగాకు వంటి వాటికి దూరంగా ఉండి క్యాన్సర్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం కార్యక్రమంలో వైద్యాధికారి అమర్నాధ్‌రెడ్డి అనా న్నరు. శనివారం ఆలమూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో ఆయన ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో ఒత్తిడితో కూడిన జీవనశైలి స్థితిగతులలో చాలవరకు వృద్దులు, యువత మద్యపానాలకు చెడు వ్యసనాలకు మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారన్నారు. తద్వారా క్యాన్సర్ వంటి భయకరమైన జబ్బును కొనితెచ్చుకుంటున్నారన్నారు. దుమపానం, మద్యంపానం, పొగాకు, ఉత్పత్తులు నమలడం సురక్షితం కాదని ఆయన అన్నారు. లైంగిక విధానాలు, బహుళ లైంగిక సంబంధాలు మొదలైన వాటి వల్ల నోటీక్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వారా వంటి క్యాన్సర్లు వస్తాయన్నారు. ఈవా ్యధులను నివారించడానికి సంపూర్ణ పోషకాహారం, రోజు తగిన శారీరక వ్యాయామం సరిపడు నిద్ర చేడు వ్యసనాలకు దూరంగా ఉంటే మీ ఆయుష్షు 10 ఆదనంగా జీవించవచ్చని అన్నారు. ఈకార్యక్రమంలో మహిళా వైద్యాధికారి నాగశ్రీజా రెడ్డి, ఫార్మసిస్టు నరసింహారావు, హెల్త్ సూపర్‌వైజర్ రసూల్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వందేమాతరం గీతాన్ని ఆలపించని మండల ప్రజా పరిషత్ అధికారులు



**తుగ్గలి, నవంబరు 7, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని సూళ్ళ, ప్రభుత్వ కార్యాలయాలకు వందే మాతరం గీతం రచించి 150 ఏళ్ళు పూర్తి అయిన సంధర్భంగా 7వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రభుత్వ కార్యాలయాల్లో తప్పని సరిగా పాఠశాలలో వందేమాతరం గీతం ఆలపించాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర సిఎస్‌లకు కీలక ఆదేశాలు జారీ చేసింది. అయితే ఈ ఉత్తర్వులను మండల కేంద్రమైన తుగ్గలిలో అధికారులు, సిబ్బంది నిర్వహించక పోవడంతో పలువురు తీవ్రంగా మండిపడుతున్నారు. దేశ ప్రజలంతా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపు ఇచ్చినప్పటికి తుగ్గలి మండల ప్రజా పరిసత్ అధికారులు, సిబ్బంది ఎవరు రాకపోవడంతో ఎంపిడిఓ విశ్వమోహన్ చేసేదేమి లేక హడావిడిగా ఆయన ఒక్కరే తుగ్గలిలోని జిల్లా పరిసత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వందేమాతరం గీతాలాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వాలు ఆదేశాలు ఇచ్చిన వందేమాతరం గీతాలాపన కార్యక్రమంలో పాల్గొనని సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని పలు సంఘాలు డిమాండ్ చేశాయి.

## బోల్తా పడిన కెమికల్ ట్యాంకర్



**ఆలూరు, నవంబరు 7, ప్రభాతవార్త :** మహారాష్ట్ర నుండి గుంతకల్ వెళుతన్న ట్యాంకర్ (పెట్రోలక్షలో కలిపే కెమికల్) ఆలూరు సమీపంలో అర్ధరాత్రి అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో అక్కడ ట్యాంక్ నుండి లిక్విడ్ లీక్ కావడంతో అటుగా వెళుతున్న వాహనాలదారులు ఫైర్ సిబ్బందికి, పోలీసులకు సమాచారం అంధించారు. దీంతో పోలీసులు హుటాహుటిన ఫైర్ ఆఫీసర్ సిఐ సుధాకర్‌బాబు, ఎస్సై మన్మధ విజయ్ సంఘటనా స్థలానికి చేరుకొని ఎలాంటి ప్రమాదం జరగకుండా వాహనాలను దారి మళ్లించి వారికి తగిన సూచనలు ఇచ్చి ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. జేసిబిలతో అడ్డంగా ట్యాంకర్ ను తొగించి ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నారు. డ్రైవర్ నిద్రమత్తులో అతివేగంగా రావడంతోనే ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో ఆర్ఐ బసరన్ గౌడ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జుమ్మలదిన్నెలో.. ప్రబలిన చికున్‌గున్యా..?

**(మొదటి పేజీ తరువాయి ) :** అధికారులుగ్రామంలో కలయతిరిగారు..ప్రతి ఒక్కరికి కీళ్ల నొప్పులు, చేతుల నొప్పులతో పాటు కాళ్లు వాపులను గుర్తించారు..గ్రామంలో దోమలుఅధికంగా ఉన్నట్లు తెలుసుకున్నారు..అపరిశుభ్రంగా ఉన్న గ్రామంలో దోమల మందును గానీ, శానిటేషన్ పనులు గానీ చేపట్టకపోవడంతోనే ఇలా జ్వరాలు వచ్చాయన్నారు.. ఇక గ్రామంలో అందరికి వచ్చింది వైరల్ ఫీవర్ అంటూ వైద్యాధికారులు తెలియ జేస్తున్నప్పటికీ ప్రజలు మాత్రం గత వారం రోజుల నుండి ఇలా నొప్పులతో బాధపడు తున్నట్లు చెప్పారు.. తమ గ్రామానికి ఎవ ్వరుకూడా ఆరోగ్య సిబ్బంది రావడంలేదని, ముఖ్యంగా గ్రామంలో పేరుకుపోయిన చెత్తాచెదారం తొలగించక పోవడం, కాలువల్లో మురుగునీటిని తొలగించకపోవడంతోనే దోమలు ప్రబలి ఇలా రోగాలు వచ్చాయని తెలుపుతునా న్నరు. గ్రామంలో అంత రోగపీడీతు లతో నిండిపోయింది.అయినా సంబందింత ఆరోగ్యశాఖ అధికారులు ఈ గ్రామం వైపు కనె న్నత్తి చూడక పోవడం విశేషం.. కాగా ఒక ఎంఎల్‌సిసొంత ఊరులో ఇలా ఉంటే మరి పక్క గ్రామాలు ఎలా ఉంటాయో గమనించాల్సి న విషయం.. ఇక గ్రామానికి అనారోగ్యం రావడంతోఒక ఎంఎల్‌సిగా ఉన్న వ్యక్తి స్వయంగా అధికారులకు ఫోన్ చేసి చెప్పేవరకు ఏ అధికారికి ఈ గ్రామం యొక్క విషయాలు తెలియపోవడం విచారకరం..తహశీల్దార్‌తో పాటు డిప్యూటి ఎంపీడీవో, ఆదోని డిప్యూటి డిఎంహెచ్‌వోలే ఈ గ్రామానికి వచ్చారంటే పరిస్థితిఎలా ఉంటుందో గమనించాలి..మరి కోసిగి మండలంలో వైద్య,ఆరోగ్య అధికారులు ఉన్నారా లేదా..అంతేకాక గ్రామం గురించిపట్టించుకునే సర్పంచ్ గానీ, పంచాయతీ కార్యదర్శిగాని, గ్రామ రెవిన్యూఅధికారి గానీ ఉన్నారా లేక వారికి ఈ గ్రామం గురించి తెలియదా అనే రీతిలో అధికారులు ఉన్నారు.. ముఖ్యంగా ఈ గ్రామంలో సచివాలయం ఉన్నప్పటికీ అందులో ఉండే గ్రామాధికారులుఎప్పుడు వస్తారో ఎప్పుడు పోతారో గ్రామస్తులకే తెలియడం లేదు.. ఇక మండల స్థాయిలో ఉండే అధికారులు ఏమి చేస్తున్నారోవారికే తెలియాలి..కాగా గ్రామంలో రాత్రి వరకు కూడా మెడికల్ క్యాంపును ఏర్పాటు చేసారు..గ్రామంలో ఎవరికైన ఏమైనా జరిగితేనేగానీ ఆరోగ్య సిబ్బంది పట్టించుకోవడం లేనట్లు తెలుస్తుంది.. ఇక మెడికల్ ఆఫీసర్‌గా ఉన ్న ఇబ్రహీం ఎప్పుడో గానీ కోసిగి పిహెచ్‌సికి రాడని తెలుస్తోంది.. ఏది ఏమైనా రోగాల బారిన పడినప్పుడు అధికారులు వస్తారనేది నగ్నసత్యం..

## చెరువులను పూర్తిస్థాయిలో.. నింపాలి

**(మొదటి పేజీ తరువాయి ) :** చేయబడ్డాయని వివరించారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం త్వరలోనే చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మొంథా తుఫాను ప్రభావంతో నంద్యాల జిల్లా లో 11,448 హెక్టార్ల పంట దెబ్బతిన్నదని, అందులో 4,297 హెక్టార్ల మొక్కజొన్న, 6,384 హెక్టార్ల వరి పంటలు నష్టపోయాయని చెప్పారు.

పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ అధిక వర్షాల కారణంతో పాణ్యం నియోజకవర్గంలోని 4 మండలాలు పంటలు దెబ్బ తిన్నాయన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల మేరకు పంట పండించిన కౌలు రైతులకు నష్ట పరిహారం ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు... మొక్కజొన్న పంటకు సంబంధించి రైతులు దళారులకు 1800 రూపాయలకు అమ్ముకుంటున్నారని, ప్రభుత్వం 2 వేల 400 రూపాయలు మద్దతుధర ప్రకటించినందువల్ల మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు త్వరగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ లను కోరారు... రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప మాట్లాడుతూ ఆదోని మండలం పెద్ద హరివాణం గ్రామములోని రైతు సేవా కేంద్రంలో శనగలు అందుబాటులో ఉంచాలని, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరుగుతున్న పత్తి కొనుగోలుకు సంబంధించి తేమ శాతం 17 శాతం ఉన్నా కొనుగోలు చేసే విధంగా ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.. ఉపాధి హామీ పనులకు సంబంధించి 2014 నుండి 2019 వరకు ఆదోని డివిజన్ పరిధిలో జాతీయ ఉపాధి హామీ పథకం (యన్. ఆర్.జి. యస్) ద్వారా నీరు చెట్టు కింద చెరువులు, కాలువలు తవ్వి వర్షపు నీటిని సద్వినియోగం చేసుకున్నామన్నారు. ప్రస్తుతం ఆదోని పట్టణంలో వర్షాల వల్ల రోడ్లు దెబ్బ తిన్నాయని, బాగు చేయించాలని కోరారు. అదే విధంగా హోళగుంద మండలం నుండి కర్నూలు జిల్లా కేంద్రానికి రావాలంటే దాదాపు 160-170 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వస్తుంది. అయితే ఆదోని జిల్లా ఏర్పాటు చేస్తే డివిజన్ పరిధిలో ఉన్న మండలాలన్నీ 30-40 కిలోమీటర్ల పరిధిలోనే ఉంటాయని, ప్రజా సౌలభ్యం దృష్ట్యా ఆదోని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ఆదోని మండలాన్ని రెండు నుండి నాలుగు మండలాలుగా విభజించాలని కలెక్టర్ ను కోరారు. ఆదోని మండల విభజనకు సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, నంద్యాల,కర్నూలు జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

## గోనెగండ్లలో జాతీయ గీతం సంభరాలు



**గోనెగండ్ల, నవంబరు 7, ప్రభాతవార్త :** వందేమాతరం జాతీయగీతం ను రచించి 150 ఎళ్లు పూర్తి అయిన సందర్భంగా మండల కేంద్రమైన గోనెగండ్లలోని పోలీస్ స్టేషన్‌లో పోలీసులు జాతీయగీతంను పోలీస్ సిబ్బంది శుక్రవారం అలపించారు. ఈ సందర్భంగా సీఐ విజయభాస్కర్ మాట్లాడుతూ వందేమాతరం గీతం రచించి అలపించి 150 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా దేశం మొత్తం సంబరాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. అందులో బాగంగా గోనెగండ్లలో కూడా తమ సిబ్బందితో జాతీయ గీతంను అలపించినట్లు, జాతీయగీతం గొప్పతనంను ఆయన వివరించారు. ఈకార్యక్రమంలో ఏడాది పాటు దేశంలో జరుపుకుంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విదార్థి దశ నుంచే దేశ భావాలు పునికి పుచ్చుకోవాలి



**పత్తికొండ, నవంబరు 7, ప్రభతవార్త:** విద్యార్థులు విద్యార్థి దశ నుంచే దేశ బవాలు పునికి పుచ్చుకోవాలని పత్తికొండ రూరల్ సిఐ పులిశేఖర్ అన్నారు. శుక్రవారం వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తి కావడంతో ప్రభుత్వ ఆదేశ్యాల మేరకు ప్రభుత్వ కార్యాలయాలలో, ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలో వందేమాతరం గేయం ఆలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐ మాట్లాడుతు వందేమాతరం గీతం మన స్వాతంత్రం సమరయోధులకు ప్రేరణ ఇచ్చిన గీతం. ఇది కేవలం పాటకాదదు.. దేశభక్తి యొక్క చిహ్నం. ప్రతి భారతీయుడు ఈ గీతాన్ని గుండె లోతుల్లో గౌరవించాలి. ఈ గీతం నేటితో 150 ఏళ్ళు పూర్తి చేసుకున్న శుభ సంధర్భంగా దీనిని రచించిన బంకించంద్ర చటర్జీని స్మరిస్తూ విద్యార్థినీ విద్యార్థులు విద్యార్థి దశ నుండే దేశంపసై సమగ్రంగా సృజనాత్మకంగా దేశ నిర్మాణంలో మీరు భాగస్వాములు అయ్యే విధంగా ఆలోచనలు ఉండాలని సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్ గోవర్ధన్ నాయుడు, హోసూరు బ్రహ్మయ్య,, దండి మల్లికార్జున, అడ్వకెట్ భాస్కర్, ఆచారి, గోరంట్ల, రామాంజనేయులు, సోమశేఖర్‌రెడ్డి, కరణం చంద్రన్న, అధ్యాపకులు పాల్గొన్నారు,

## పల్లెలెట్లా కదులుతున్న యంటే...

– తెలంగాణ.కర్ణాటకలకు కూలీలు వసల...

**గోనెగండ్ల, నవంబరు 7, ప్రభాతవార్త :**

గోనెగండ్ల మండల నుంచి గత 10 రోజులుగా ప్రతి రోజు బతుకు తెరువు కోసం పట్టణాలకు కూలీలు వలసలు వెలుతున్నారు. గంజహళ్లి గ్రామం నుంచి శు క్రవారం 40 కుటుంబాలు తెలంగాణాలోని చెవేళ్లకు పత్తి తీసే కూలీ పనులకు గాను కూలీలు వాహనాలలో బయలుదేరారు. అలాగే గత మూడు, నాలుగు రోజులుగా గోనెగండ్ల మండలం నుంచి వలసబండ్లు వరస పట్టాయి. గోనెగండ్ల ఎస్సీ కాలనీ, బీసీ కాలనీ నుంచి తెలంగాణా, రాజ ంపేట, గుంటూరు, కర్ణాటకలోని మటమ్రి, రాయచూరు, గ్రామంకు రెండు బొలేరో వలసలు వెళ్లారు. గత మూడు, నాలుగు రోజుల నుంచి గోనెగండ్ల మండల గ్రామాల నుంచి 400 కుటుంబాల పైగానే హైదారాబాద్, గుంటూరు, రాయచూరు, రాజంపేట, పట్టణాలకు కూలీలు వలసలు వెళ్లారు. అక్కడ పత్తి పొలాలలో పనులకోసం వెలుతున్నట్లు కూలీలు చెపుతున్నారు. కేజీ పత్తి తీస్తే రూ.15 ఇస్తున్నారని అందుకు ఒప్పందం కుదుర్చుకొని వెలుతున్నట్లు తెలిపారు. గంజహళ్లి గ్రామం నుంచి వెళ్లే కూలీలు గంజహళ్లి బడేసాహెబ్ ఉరుసుకు ఊరికి వసా ్తమని తెలుపగా మిగత గ్రామాల కూలీలు క్రిస్టమస్ పండుగకు ఊరికి వస్తామని కూలీలు తెలుపుతున్నారు. ఇక గ్రామాల్లోని పంట పొలాల్లో పనులు లేక పోవడంతో కూలీలు బతుకుజీవుడా అంటు పొట్ట చేతపట్టుకొని పట్టణ ప్రాంతాలకు వలసలు వెలుతున్నారు. స్థానికంగా కూలీ పనులు లేవు. భార్య పిల్లలు, తల్లిదండ్రులను పస్తులు ఉంచలేము. కావున ఇతర ప్రాంతాలకు వలసపోతున్నాం అంటు గోనెగండ్ల మండలం నుంచి ప్రతి గ్రామం నుంచి వందలాది మంది కూలీలు వలసబాట పట్టారు. స్థానికంగా కూలీ పనులు లేవు. భార్యపిల్లలు, తల్లిదండ్రులను పస్తులు ఉంచలేము. కావున ఇతర ప్రాంతాలకు వలస పోతున్నాం అంటు గోనెగండ్ల మండలం నుంచి ప్రతి గ్రామం నుంచి వందలాది మంది కూలీలు వలస బాట పట్టారు. కలసి గత మూడు, నాలుగు రోజులుగా బయలుదేరుతున్నారు.

## వెల్దుర్తి సర్కిల్ నూతన సిఐగా యుగంధర్



**వెల్దుర్తి, నవంబర్ 7, ప్రభాతవార్త :** సాదారణ బదిలీల్లో భాగంగా వెల్దుర్తి సర్కిల్ సిఐ మధుసూధన్‌రావు కరూ ్నలు ఎస్‌బి సిఐగా బదిలీ అయ్యారు. ఈయన స్థానంలో అనంతపురం జిల్లా నుంచి వెల్దుర్తి సిఐగా యుగంధర్ బదిలీపై ఇక్కడకు వచ్చారు. వెల్దుర్తి సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. సిఐ యుగంధర్ మాట్లాడుతూ శాంతిభద్రతల విషయంలో ప్రజలు సహాకారం అందించా లన్నారు. మట్కా, పేకాట, నాటుసారా వంటి అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు గట్టి చర్యలు తీసుకుంటామన్నారు. వీటి జోలికి ఎవరైనా వెళ్తే ఉపేక్షించేది లేదన్నారు.

**– బదిలీపై వెళ్తున్న సిఐ,ఎస్సైలకు సన్మానం..**

వెల్దుర్తి సర్కిల్ సిఐ,ఎస్సైలకు శుక్రవారం స్థానిక ఫంక్షన్‌హాల్‌లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన సిఐ యుగంధర్, వెల్దుర్తి, క్రిష్ణగిరి ఎస్సైలు నరేష్, క్రిష్ణమూర్తిలు, ట్రైనీ ఎస్సై విద్యశ్రీ, సిబ్బంది, జర్నలిస్టులు, శ్రేయోభిలాషులు శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. వారు మండల ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు.

## బైర్లూటి ప్రాధామిక ఆరోగ్య కేంద్రంలో క్యాన్సర్‌పై అవగాహన

**: ప్రజలు క్యాన్సర్ వ్యాదులపై అప్రమత్తంగా ఉండాలి : బైర్లూటి వైద్యాధికారి పవన్ కుమార్ : చెంచు గిరిజనులకు మెరుగైన సేవలు అందించే విదంగా వైద్య సిబ్బంది : జాతీయ క్యాన్సర్ దినోత్సవం పెద్దఎత్తున్న నిర్వహించిన వైద్యాధికారులు**



**ఆత్మకూరు, నవంబర్07, ప్రభాతవార్త :** జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని బైర్లూటి ప్రాధామిక వైద్య ఆరోగ్య కేంద్రంలో చెంచు గిరిజనులకు వైద్య సిబ్బందికి, గ్రామీణ ప్రాంత ప్రజలకు క్యాన్సర్ వ్యాదిపై అవగాహన కల్పించడం జరిగిందని బైర్లూటి ప్రాధామిక వైద్యాధికారి పవన్‌కుమార్ శుక్రవారం విలేకరులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య జాగ్రత్తలపై నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలు పోయో ప్రమాదం ఉందని వివరించారు. క్యాన్సర్‌కు సంబందించిన వ్యాదులను గుర్తించే విదంగా ప్రజలు రోగులు అవగాహన కల్పించుకోవాలని అన్నారు. నోటీ క్యాన్సర్, రోమ్ము క్యాన్సర్ గర్బసంచి క్యాన్సర్ లక్షణాలను తెలియ పరిచి క్యాన్సర్‌కు సంబందించిన లక్షణాలు ఎవరికైన ఉన్నట్లుయితే వెంటనే సంబందించిన ఆరోగ్య సిబ్బందిని సంప్రదించాలని తెలియజేశారు. క్యాన్సర్‌పై విజయం సాధించాలంటే స్రీనింగ్ ఒక్కటే మార్గమని అన్నారు. బైర్లూటి ఆరోగ్య ప్రాధామిక పరిధిలో చెంచు గిరిజనులకు మెరుగైన వైద్య సేవలను అందించే విదంగా సిబ్బంది ముందుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్మాసిస్టు వీరాంజనేయులు, ట్యాబ్ టెక్నిషియన్ సోమేశ్వరి, సిహెచ్‌ఓ దీపిక, ఏఎన్ఎం బేబి జ్యోతి, బైర్లూటి చెంచు గిరిజనులు, వివిద గ్రామాల ప్రజలు, ఆరోగ్య సిబ్బంది, పాల్గోన్నారు.

## వందేమాతర గీతం భారతీయుల్లో దేశభక్తి స్ఫూర్తి నింపింది



**కర్నూలు విద్య, నవంబరు 7, ప్రభాతవార్త:** యావత్ భారతావనిలో దేశభక్తిని నింపే స్ఫూర్తిమంత్రం వందేమాతర గేయమని క్లస్టర్ యూనివర్సిటీ ఇంచారీజ రిజిస్ట్రార్ డాక్టర్ జి శ్రీనివాస్ పేర్కొన్నారు. గేయ రచన చేసి 150 సంవత ్సరాలు పూర్తిచేసుకున్న సందర ్భంగా శుక్రవారం క్లస్టర్‌యూనివర్శిటి మైదానంలో వందేమాతరం సామూహిక గేయాలాపన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా.జి శ్రీనివాస్ మాట్లాడుతూ బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గీతం స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో కోట్లాది మంది భారతీయుల్లో దేశభక్తి స్ఫూర్తి నింపిందన్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా అదేగీతాన్ని ప్రతి విద్యాలయాల్లో ప్రార్ధనగీతంగా అలపిస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో అంతా ఏకమై వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈకార్యక్రమంలో క్లస్టర్ యూనివర్సిటీ అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ నిర్మూలన కోసం కృషిచేయాలి



**కొత్తపల్లె, నవంబరు 7, ప్రభాతవార్త:** ప్రతిఒక్కరు క్యాన్సర్ వ్యాధి పట్ల అప్రమత్తంగా వ్యవహరిం చాలని వైద్యురాలు గులాబ్షా సూచిం చారు. శుక్ర వారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత ్స వాన్ని జరుపుకున్నారు. ఆమె మాట్లాడుతూ క్యాన్సర్ అనేది మానవ శరీరంలో ఏప్రాంతాన్ని అయినా, అవయవాన్ని అయినా ప్రభావితం చేస్తుందన్నారు. క్యాన్సర్ అనేది రొమ్ము, ఊపిరితిత్తులు, పెద్దప్రేగు, పురుష నాళ, ప్రోస్టేట్ క్యాన్సర్, చర్మ, కడుపు క్యాన్సర్లు ఎక్కువగా మనల్ని బాధిస్తుంటాయన్నారు. క్యాన్సర్లను ముందస్తుగా గుర్తించి నివారణ చికిత్స గురించి ప్రజలకు అవగాహన కల్పించడమే ఈకార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. క్యాన్సర్ నిర్మూలనకు అందరు సహకరించాలని కోరారు. క్యాన్సర్ అవగాహన దినోత ్సవ ప్రతిజ్ఞ చేశారు. సిహెచ్ మురళికృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్యాస్ ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాం-కర్నూలు ఆర్డీఓ సందీప్‌కుమార్



**వెల్దుర్తి, నవంబర్ 7, ప్రభాతవార్త :** గ్యాస్ ప్రమాదాలపై త్వరలోనే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని కర్నూలు ఆర్డీఓ సందీప్‌కుమార్ అన్నారు. కర్నూలు జిల్లా, వెల్దుర్తి మండలంలోని వెల్దుర్తి, ఎస్.బోయినపల్లి, గోవర్దనగిరి గ్రామాల్లో గ్యాస్‌లీక్, సిలిండర్ పేలుడు ప్రమాదాలు జరిగిన విషయం తెలిసిందే. వెల్దుర్తి తహశీల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. కర్నూలు ఆర్డీఓ రికార్డులు పరిశీలించారు. వరుస గ్యాస్ ప్రమాదాలు, కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ స్థలాల వివరాలను మండల తహశీలా ్దర్ చంద్రశేఖర్‌వర్మను అడిగి తెలుసుకున్నారు. రీసర్వేపనులు వేగవంతం చేయాలని ఆయన సూచించారు. రెవెన్యూ సమస్యలను మీ పరిధిలోనే పరిష్కరించాలన్నారు. రైతులకు ఇబ్బందులు కలిగించవద్దన్నారు.

## క్యాన్సర్‌పై విజయం స్కీనింగ్‌తో సాధ్యం

– ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సుజాత



**ఆళ్లగడ్డ, నవంబరు 7, ప్రభాతవార్త:** క్యాన్సర్ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స పొందడం ద్వారా త్వరగా కోలుకోవడంతో పాటు ఎక్కువ కాలం జీవించే అవకాశం ఉంటుందని, క్యాన్సర్‌పై విజయం సాధించాలంటే స్కీనింగ్‌తోనే సాధ్యమని ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రి సూపరిం టెండెంట్ డాక్టరు సుజాత తెలిపారు. శుక్రవారం జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవ సందర ్భంగా ఆళ్లగడ్డ సర్వజన ఆసుపత్రి నుండి ర్యాలీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రస్తుత జనాభాలో క్యాన్సర్ వ్యాధులు ఆడవాళ్ళలోనే ఎక్కువగా వస్తున్నాయన్నారు. నోరు, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ వ్యాధుల పట్ల ప్రతి మహిళా అవగాహన కలిగి ఉండాలన్నారు. పేషెంట్లు క్యాన్సర్‌పై విజయం సాధించాలంటే స్కీనింగ్‌తో సాధ్యమని ఆమె తెలిపారు. అర్బన్ హెల్త్ అఫీసర్ డా.నరసింహా, సిబ్బంది, పడకండ్ల ఆరోగ్యకేంద్ర సూపర్‌వైజర్ భాగ్యమ్మ, స్టాఫ్ నర్సు, నర్సులు ఆశాలు పాల్గొన్నారు.

## గ్యాస్‌ఏజెన్సీపై చర్యలు తీసుకోవాలి-సిపిఐ



**వెల్దుర్తి, నవంబర్ 7, ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలంలో జరుగుతున్న వరుస ప్రమాదాలపై ఏజెన్సీపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల సిపిఐ నాయకులు శుక్రవారం వెల్దుర్తికి వచ్చిన కర్నూలు ఆర్డీఓ సందీప్‌కుమార్‌కు వినతిపత్రం ఇచ్చారు. మండల కార్యదర్శి క్రిష్ణ మాట్లాడుతూ గ్యాస్‌ఏజెన్సీ వారు వినియోగదారుల నుంచి అధికంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. మండలం లోని వెల్దుర్తి, బోయినపల్లి, గోవర్ధనగిరి గ్రామాల్లో గ్యాస్‌లీక్, పేలుడు ప్రమాదాలు జరిగినట్లు వారు వివరించారు. అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. సిపిఐ నాయకులు డి.రాజు, శివ, అనిల్ పాల్గొన్నారు.

## టిడిపి నాయకుడు తమ్మడపల్లె విక్టర్ కు పిత్ర వియోగం





**నందికొట్కూరు, నవంబరు 7, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ నందికొట్కూరు నియోజక వర్గం మాజీ ఇన్‌చార్జ్ తమ్మడపల్లె విక్టర్ కు పిత్రు వియోగం కలిగింది. శుక్రవారం రాత్రి విక్టర్, శేఖర్ ల తండ్రి పల్లె సౌందరాజు అనారోగ్యంతో (90) మృతి చెందాడు. ఈ విషయం తెలిసిన వెంటనే నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య పార్థివదేహాన్ని సంధర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించి కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని తెలిపారు. అలాగే నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ మృతదేహాన్ని సంధర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాష్ట్ర సివిల్ సప్లై కార్పోరేషన్ డైరెక్టర్ మహేష్‌నాయుడు, కౌన్సిలర్ మొల్ల జాకీర్ హుస్సేన్, టిడిపి నాయకులు పలుచాని మహేశ్వర్‌రెడ్డి, వేణు, డాక్టర్.వనజ తో పాటు పలువురు స్తానిక నాయకులు నివాళీలు అర్పించారు.

## 9న జరిగే పాదయాత్రను జయప్రదం చేయండి



**ఆలూరు, నవంబరు 7, ప్రభాతవార్త:** ఈ నెల 9,10న సిపిఎం ఆధ్వర్యంలో ఆలూరు నుండి ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు జరిగే పాదయాత్రను జయప్రదం చేయాలని ఆలూరు ప్రాంతీయ కార్యదర్శి పి.హానుమంతు పిలుపు నిచ్చారు. శుక్రవారం స్తానిక జ్యోతిబసు భవన్ నందు జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు ఆలూరు ప్రాంత ప్రజలకు సాగు త్రాగు నీరుఅంధించలేని ప్రభుత్వాలు, పాలకులు తమ స్వార్థం ప్రయోజనాలకే ఉన్నారే తప్ప నియోజకవర్గానికి చేసింది ఏమిలేదన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి పుష్కలంగా వనరులు ఉన్న ఉపయోగించుకోలేని ప్రభుత్వాలను ఓట్లువేసి పాలించుకొంటున్నమ్మన్నారు. వవేదావతి నదిలో ప్రతి ఏటా వందల టిఎంసిల నీరు తుంగభద్రలో కలిసి సముద్రపాలు అవుతున్నాయని రిటైర్డ్ ఇంజనీరు సుబ్బారాయుడు వేదవతిపై ఎత్తిపోతల ద్వారా 8 టిఎంసిలతో రిజర్వాయర్ నిర్మిస్తే అధికారికంగా 80 వేల ఎకరాలకు 253 గ్రామాలకు ససాగు నీరు అంధించవచ్చునని ప్రభుత్వానికి నివేదిక అంధించిన పెడచెవిన పెట్టి 2018లో వేదవతికి 18 వందల కోట్లు నిధులు మంజూరు చేసిన టిడిపి ప్రభుత్వం 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపిప్రభుత్వం 60 కోట్లు ఖర్చు చేసి నిధులను పక్కదారి పట్టించిందన్నారు. నగరడోన రిజర్వాయర్ ను 60 కోట్లతో పూర్తి చేయాల్సి న ప్రాజెక్టును బిల్లులు రాక మధ్యలోనే వదిలేశారన్నారు. కావున ప్రభుత్వాలను తట్టిలేపేందుకు చేపట్టిన పాదయాత్రను జయప్రదం చేయాలన్నారు.

## వందేమాతారానికి 150 సంవత్సరాలు

– 150 ఏళ్ళ అకృతిలో విద్యార్థులు



**చాగలమర్రి, నవంబరు 7, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపినన వందేమాతరం గీతానికి శుక్రవారంతో 150 సంవత ్సరాలు పూర్తి అయ్యాయి. మండలంలోని చిన్నవంగలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వందేమాతర గేయం 150వ వార్షికోత ్సవాన్ని పురస్క రించుకొని విద్యార్థులచేత దేశభక్తి ఉప్పొంగే విధంగా వినూత్న కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పాఠశాల హెచ్ఎం సుధాకర్ గుప్తా మాట్లాడుతూ వందేమాతరం కేవలం ఒక గేయం కాదని అది మనజాతీయ గౌరవానికి ప్రతీక అన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఈగీతం దేశభక్తిని నింపిందన్నారు. నేటి విద్యార్థులు కూడ ఆత ్మను గుర్తించుకొని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. అనంతరం వందేమాతరం గేయ సమూహగానం పాఠశాల అవరణలో త్రివర్ణ పతాకాన్ని ఆశోకచక్రం 150 సంవత ్సరాలు అనే అర్థం వచ్చేవిదంగా అకృతితో మానవహారం ఏర్పరచి దేశభక్తిని ప్రతిబింబించారు. ఉపాధ్యాయులు నాగేంద్రకుమార్, శ్రీనివాసులు, సుబ్బారెడ్డి, వైదేహి, హరిబాబు, భాస్కర్‌రెడ్డి, పీడి శ్రీనివాసులు, రాము, సౌజన్య, షాబిరూన్ పాల్గొనా న్నరు.

## ఒంటిమిట్ట కోదండరాముని ఆలయంలో మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి పూజలు



**వెల్దుర్తి, నవంబర్ 7, ప్రభాతవార్త :** కడపజిల్లా ఒంటిమిట్ట కోదండరాముని ఆలయంలో శుక్రవారం పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి తన జన్మదినం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పురోహితుల ఆశీస్సులు తీసుకున్నారు. ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టఐశ్వర్యాలతో జీవనం సాగించాలని ఆ కోదండరామున్ని ప్రార్థించారు. ఆలయ పండితులు ఆమెకు శాలువతో సన్మానించి తీరప్రసాదాలు అందించారు. క్రిష్ణగిరి ఎంపిపి కంగాటి వెంకటరామిరెడ్డి దంపతులు, భువనేశ్వరమ్మ, నాయకులు శ్రీరాంరెడ్డి పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో ఉన్న అంబులెన్స్‌లను మెయింటినెన్స్ చేయడానికి అనుమతివ్వండి



**ఆదోనిలీగల్, నవంబరు 7, ప్రభాతవార్త;** ఆదోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిరుపయోగంగా ఉన్న రెండు అంబులెన్స్‌లను తిరిగి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని భగత్‌సింగ్ సుందరయ్య ఫౌండేషన్ చైర్మన్ యం.తాహేర్‌వలి, ఫౌండేషన్ కార్యదర్శి నవీన్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం అంబులెన్స్‌ల నిర్వహణ బాధ్యతలు తీసుకుని, వాటి ద్వారా పేదలకు సేవలు అందించేందుకు అనుమతినివ్వాలని సూపరింటెండెంట్ కార్యాలయ అధికారికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ప్రజలకు సేవలు అందించిన ఈ రెండు అంబులెన్స్‌లు ప్రస్తుతం ఆసుపత్రి నుంచి వినియోగంలో లేవన్నారు. భగత్‌సింగ్ సుందరయ్య ఫౌండేషన్‌కు ప్రభుత్వం అనుమతినిస్తే ప్రభుత్వ నిబంధనల మేరకు వాటిని మెయింటీనెన్స్ చేస్తూ ప్రజలకు ఉచిత సేవలు అందిస్తామని విజ్ఞప్తి చేశారు. అంబులెన్స్‌ల నిర్వహణకు సంబంధించి పూర్తి బాధ్యత తమదేనన్నారు. వాహనాలకు అవసరమైన ఇన్సూరెన్స్, పాసింగ్ వంటి ధ్రువపత్రాలు, అలాగే చిన్నచిన్న రిపేర్లు చేయించుకుని వాటిని సిద్ధం చేస్తామన్నారు. అలాగే వాహనాలకు ఏదైనా జరిగితే పూర్తి బాధ్యత భగత్‌సింగ్ సుందరయ్య ఫౌండేషన్ భరిస్తుందని అగ్రిమెంట్ రాసి ఇవ్వడానికి కూడా తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రజల అవసరాలను, ముఖ్యంగా ఇబ్బందుల్లో ఉన్న పేదల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వారికి మరింత మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వానికి ఈ విజ్ఞప్తి చేస్తున్నట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఫౌండేషన్ సభ్యులు రామాంజనేయులు, పవన్, అంజి, మోహన్, లక్ష్మన్న, భీరప్ప, గాదిలింగ, మల్లికార్జున, దస్తగిరి పాల్గొన్నారు.

# ఎస్‌బిఐలో పెన్షన్ దారులు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్‌లు సద్వినియోగం చేసుకోండి



**ఆత్మకూరు, నవంబర్ 07, ప్రభాతవార్త:** భారతీయ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా సేవలను ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించే విదంగా ముందుంటుందని ఆత్మకూరు ఎస్‌బిఐ మెయిన్‌శాఖ చీఫ్ మేనేజర్ అప్పాజి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎస్‌బిఐ బ్రాంచ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చీఫ్ మేనేజర్ మాట్లాడుతూ నవంబర్ నెల నుంచి ఎస్‌బిఐ పెన్షన్ ఖాతాదారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి తీసుకుంటున్న ప్రతి పెన్షన్‌దారుడు డిజిటల్ లైఫ్ సర్టిపికేట్‌ను సద్వినియోగం చేసుకునే విదంగా ముందుకు రావాలని వివరించారు. వీటి వలన ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని తెలియజేశారు. ఎస్‌బిఐ సేవలను డిజిటల్ రంగంలో అన్ని విదాలుగా ముందుకు తీసుకెళ్లే విదంగా ప్రత్యేక చొరవ బా ్యంకు ఉద్యోగులు తీసుకుంటున్నారని వివరించారు. ఖాతాదారులకు బ్యాంకు నుంచి వ్యక్తిత రుణాలు, సబ్సీడి రుణాలు, గృహ రుణాలు, తక్కువశాతం వడ్డీ రుణాలతో పాటు ఖాతాదారునికి కుటుంబానికి భరోసా కల్పించేందుకు సేవలను మరింత మెరుగైన సేవలు అందించే విదంగా ఎస్‌బిఐ మార్కెట్ రంగంలో ముందుకు వెళ్తాందని తెలిపారు. రోజుకు రూ.3చొప్పున ఖాతాదారుడు ఇన్సు రేన్సు చెల్లించుకుంటే రూ.20 లక్షలు ఖాతాదారుని కుటుంబానికి అందుటుందని వివరించారు. మద్యతరగతి పేదరికంలో నలుగుతున్న కుటుంబాలకు ఇన్సు రేన్సు ఎంతో భరోసా నిస్తుందని వివరించారు. ప్రతి ఖాతాదారులు ప్రతి రోజు రూ.6లు చెల్లిస్తే రూ.40లక్షలు ఇను ్సరేన్సు భీమా సౌకర్యం ఖాతాదారుని కుటుంబానికి వర్తింప చేస్తుందన్నారు. సంవత్సరానికి రూ.1000 చెల్లిస్తే రూ.20లక్షలు, రూ.2వేలు చెల్లిస్తే రూ.40లక్షలు వస్తుందని అన్నారు. ఎస్‌బిఐ సేవలను విస్తృతంగా డిజిటల్ మార్కెట్ రంగంలో అందించే విదంగా పొదుపు సంఘాల గృహాల గ్రూపులకు స్వయం ఉపాధి కోసం రుణా సౌకర్యాలు, విద్యార్థినీ, కళాశాల విద్యార్థులకు ప్రత్యేక ఖాతాలు ఏర్పాటు చేసి ఇవ్వడం జరుగుతుందన్నారు. డిజిటల్ ఎస్‌బిఐ సేవలో పెన్షన్ తీసుకుంటున్న ప్రతి పెన్షన్ దారుడు తప్పని సరిగ్గా డిజిటల్ లైఫ్ సర్టిపికేట్‌ను సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఎస్‌బిఐ సేవలో ఖాతాదారులో ఎంతో నమ్మకంగా బ్యాంకులో దాచుకుంటున్న సొమ్ముకు భద్రత కల్పిస్తూ ఎంతో మంది ఇన్సు రేన్సు, భీమా సౌకర్యం తెలియక, రోడ్డు ప్రమాదాలు, ఇతర ప్రమాదాలలో మృతి చెందుతున్న కుటుంబాలకు ఎస్‌బిఐ ఇన్సు రేన్సు భీమా సౌకర్యం ఉందనే విషయం ఆత్మకూరు మెయిన్ బ్రాంచ్ శాఖ చీఫ్ మేనేజర్ అప్పాజి మరోసారి ప్రజలకు గుర్తు చేశారు. బ్యాంకులో ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించే విదంగా ఎస్‌బిఐ ఉద్యోగులు ఎల్లావేలాల ముందుంటున్నారని తెలియజేశారు.

## నీటి శుభ్రతను పరిశీలించిన ఏ ఈ



**సి.బెళగల్, నవంబర్ 7, ప్రభాతవార్త :** సి.బెళగల్ మండల కేంద్రంలోని ఓవర్ హెడ్ ట్యాంక్ నుండి సరఫరా అయ్యే తాగునీటి సిద్దతను ఫ్లోర్ నేషన్ ద్వారా ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గొనె నాయక్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులు దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలకి సిద్ధమైన నీటిని సరఫరా చేసే విధంగా చూసుకోవాలని మండల ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు తెలిపారు ప్రతిరోజు క్లోరినేషన్ చే చేసిన నీటిని అందించి ప్రజలను ఆరోగ్యవంతులుగా ఉండే విధంగా చూడాలని అన్నారు ఈయన వెంట సి.బెళగల్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ అనురాధ వాటర్ మెన్ రామలింగడు పాల్గొన్నారు

## వందేమాతర వారోత్సవాలు విద్యార్థులు చిన్నతనం నుండి దేశభక్తిని అలవర్చుకోవాలి

**: చిప్పగిరి ఎస్ఐ సతీష్ కుమార్**



**చిప్పగిరి , నవంబర్ 7, ప్రభాతవార్త :** వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రభుత్వ అధికారులు విద్యార్థులతో కలిసి వందేమాతరం వారోత్సవాలను నిర్వహించాలని చిప్పగిరి ఎస్పై సతీష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం కేజీబీవీ పాఠశాలలో ప్రిన్సిపల్ సైలని ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అల్లా బకాష్ ఆధ్వర్యంలో, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వరదరాజులు ఆధ్వర్యంలో తదితర ప్రభుత్వ కళాశాలలో వందేమాతరం 15ఏళ్ల పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా గీతాన్ని పాడి తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు అంకితభావంతో చదివి మంచి మార్కులు సాధించి భవిష్యత్తులో మంచి ఉద్యోగం పొందాలన్నారు. అలవాట్లను మార్చుకొని మంచి మార్గంలో ప్రయాణం చేయాలన్నారు. విద్యార్థులు రోడ్లపై వెళ్లేటప్పుడు ఎడమవైపున జాగ్రత్తగా వెళ్లాలని కోరారు. నేరాల నియంత్రణలో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు ఎస్పై తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ సుబ్రహ్మణ్యం, కానిస్టేబుళ్ల రామోజీ, శంకర్, సీనియర్ లెక్చరర్ సుబ్రహ్మణ్యం, డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం ఎడి పురుషోత్తం

**ఆదోని, నవంబర్ 7, ప్రభాతవార్త :** ఆదోని నియోజకవర్గం లోని రూరల్ పరిధిలో మరియు పట్టణంలో ఉదయం 9 గంటల నుంచి రెండు గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఎడి పురుషోత్తం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ మెయింటెనెన్స్ లో భాగంగా శనివారం కావడంతో ప్రతి వారంలో భాగంగా నేడు కూడా ఉదయం9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని వినియోగదారులు ఎందుకు సహకరించాలని అన్నారు

## దొంగలు బాబోయ్.. దొంగలు..!

**: మూడు ఇళ్లలో దొంగతనాలు**



**చిప్పగిరి, నవంబర్, 07, ప్రభాతవార్త :** దొంగలు బాబోయ్ దొంగలు అని చిప్పగిరి ఎస్సీ కాలనీవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు. బుధవారం రాత్రి చదివే నారాయణప్ప గారి గోవిందమ్మ పాపన్న దంపతుల ఇంట్లో దొంగతనం జరిగిందని 10 వేల రూపాయల నగదు కొత్త దుస్తులను దొంగలెత్తుకెల్లా రని చిప్పగిరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్ఐ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ట్రైనీ ఎస్ఐ రాజకుల్లాయప్ప పోలీసులు దొంగతనం జరిగిన ఇంటి వద్దకు వెళ్లి ఆధారాలను సేకరించి, దొంగలు కోసం విచారిస్తున్నట్లు విలేకరులకు తెలిపారు. శుక్ర వారం మరో రెండు నెలల్లో దొంగతనం జరిగిందని వేపమాను వెంకటేష్, రామంజిని ఇళ్లలో కూడా దొంగతనం జరిగిందని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు పరిశీలించారు. మొన్న జరిగిన రోజే ఈ రెండు ఇండ్లలో కూడా దొంగతనం జరిగి ఉండొచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈనేపథ్యంలో దొంగలేమిటి అని చిప్పగిరి గ్రామ ఎస్సీ కాలనీవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు. పోలీస్ అధికారులు రాత్రివేళ గస్తీ నిర్వహించి దొంగల బారి నుండి కాపాడాలని కాలనీవాసులు శుక్రవారం విలేకరులతో వాపోయారు.

## విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతంగా ఎదగాలి

**– ఎస్ఐ దిలీప్‌కుమార్, ఎంఈఓ సుధారాణి – హొళగుందలో సీజనల్ హాస్టల్ ప్రారంభం**



**హొళగుంద, నవంబరు07, ప్రభాతవార్త;** విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతంగా ఎదగాలని, వలస విద్యార్థులకు సీజనల్ హాస్టళ్లు ఆశాకిరణం లాంటివని ఎస్ఐ దిలీప్‌కుమార్, ఎంఈఓలు సుధారాణి, కబీర్‌సాబ్ పేర్కొన్నారు. శుక్రవారం మండలకేంద్రమైన హొళగుంద లోని ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా సమగ్ర శిక్ష సౌజన్యంతో అంబేడ్కర్ సెల్ఫ్ హెల్ప్ గ్రూపు మరియు వరలక్ష్మి సెల్ఫ్ హెల్ప్ గ్రూపు ఆధ్వర్యంలో నిర్వహించే సీజనల్ హాస్టళ్ల ప్రారంభోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు వలస వెళితే వారి పిల్లలు చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న సీజనల్ హాస్టళ్లను విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకుని చక్కగా చదువుకోవాలని సూచించారు. హాస్టల్ విద్యార్థినీ, విద్యార్థులు చెరువులు, బావులు, ఎల్ఎల్‌సీ కాలువలకు స్నానాల కోసం వెళ్లకుండా ఇక్కడే స్నానం చేయాలని సూచించారు. చెరువులు, బావుల వద్ద ఏదైనా జరగరానిది జరిగితే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతంగా ఎదగాలని పిలుపునిచ్చారు. సీఆర్‌పీలు లక్ష్మప్ప, తుకారాం, రేణుక, జిల్లా పరిషత్ పాఠశాల హెచ్‌ఎం కబీర్‌సాహెబ్, ఎంపీపీ ఎస్ టెన్త్ వార్డు పాఠశాల హెచ్‌ఎం చిన్నయ్యరెడ్డి, ఉషోదయ గ్రామీణాభివృద్ధి సంస్థ వ్యవస్థాపకులు సి.హెచ్.నాగరాజు, ఎమ్మార్సీ సిబ్బంది, సీజనల్ హాస్టల్ సిబ్బంది, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భార్యను హత్య చేసిన భర్తకు జీవిత ఖైదు



**కర్నూలు, నవంబర్ 7, ప్రభాతవార్త :** భార్యను హత్య చేసిన కేసులో నిందితుడైన వ్యక్తికి జీవిత ఖైదు మరియు రూ.10 వేల జరిమానా విధిస్తూ కర్నూలు మొదటి అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి కమలాదేవి తీర్పు వెలువరించారు. 2007లో ముద్దాయి శ్రీనివాసులు తన భార్య లక్ష్మీదేవితో ప్రేమ వివాహం చేసుకొని కర్నూలు శివప్పనగర్‌లో నివాసముండేవాడు. భర్త ఆర్టీసీ బస్టాండ్ వద్ద టీ స్టాల్ నడిపేవాడు. అయితే వివాహానంతరం భార్య ప్రవర్తనపై అనుమానం పెంచుకున్న శ్రీనివాసులు తరచూ గొడవలు పెట్టేవాడు. చివరకు 2018 నవంబర్ 18న గొంతు నులిమి భార్యను హత్య చేశాడు. ఈ ఘటనపై కర్నూలు నాల్గవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 415/2018 కింద హత్య కేసు నమోదు చేశారు. అప్పట్లో దర్యాప్తు అధికారి సీఐ డి. మహేశ్వర్‌రెడ్డి కేసును సుదీర్ఘంగా విచారించి చార్జ్‌షీట్ దాఖలు చేశారు. సాక్ష్యాధారాలు, వాంగ్మూలాలు సమగ్రంగా పరిశీలించిన కోర్టు, నేరం ఋజువుకావడంతో శ్రీనివాసులకు జీవిత ఖైదు మరియు రూ.10 వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చింది. ఈ కేసులో వాదించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ సి. సరళాదేవి, దర్యాప్తు చేసిన డీఎస్పీ బాబు ప్రసాద్, కర్నూలు నాల్గవ పట్టణ సీఐ విక్రమసింహా, ఎఎస్పై సుబ్బరాజు, కోర్టు కానిస్టేబుల్ ఎం. వెంకటరమణ లను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అభినందించారు.

## గోడకూలి ఇద్దరు మహిళా కూలీలకు గాయాలు





**నంద్యాల, నవంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల పట్టణంలోనిప్పీడు కంపెనీలో మహిళా కూలీలు నిత్యము కూలీ పనులు చేసుకోవడనిక వెళ్లుతారు అయితే ఉదయము వెల్లగనే అక్కడ గోడ కూలికి ఇద్దరు కూలీలకు గాయాలు అయిన సంఘగన ప్రదీప్ స్పీడు కంపెనీలో చోటు చేసుకుంది. నంద్యాలలోని ప్రదీప్ కంపెనీలో గోడ కూలడముతో అందులో పని చేస్తున్న ఇద్దరు మహిళా కూలీలు గాయాలు కాగా వారిని హుటా హుటిన ప్రభుత్వ అనుపత్రికి తరలించి చికిత్స చేయించారు.

## ప్రభుత్వం అనుమతి లేకుండా నిర్వహిస్తున్న స్కిన్ కేర్ సెంటర్ లపై చర్యలు తీసుకోవాలి ..

**: ఏపి మహిళా సమాఖ్య**




**కర్నూలు, నవంబర్ 07, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా స్కిన్ పరీక్షల నిర్వహిస్తూ లేజర్ ట్రీట్మెంట్‌లు చేస్తున్న కొన్ని స్కిన్ కేర్ సెంటర్ లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్య దర్శులు గిడ్డమ్మ, శ్రావణి, నగర కార్యదర్శి భారతి లు డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు స్థానిక సిఆర్ భవన్‌లో జరిగిన ఏపీ మహిళా సమాఖ్య ముఖ్యనాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలైన కొన్ని స్కిన్, హెయిర్ ప్లాంటేషన్ సెంటర్ల పేరుతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండానే విచ్చలవిడిగా సెంటర్స్ ఏర్పాటు చేసుకొని అర్హత లేనటువంటి స్కిన్ డాక్టర్లచే వైద్యం నిర్వహిస్తూ మహిళల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని వారు మండి పడ్డారు. వైద్యం కోసం వెళ్లినవారు వైద్యం వలన సైడ్ ఎఫెక్ట్స్ వచ్చినప్పుడు మాకు వైద్యం వద్దంటూ విరమించు కున్నప్పటికీ ఈఎంఐ నెల నెల అమోంటు అకౌంట్‌లో కట్ చేస్తూ ఉన్నారని ఇది దుర్మార్గ మన్నారు. ఆలాంటి సెంటర్లలో వైద్యం వికటించి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు గతంలో అనేకం జరిగాయని వారు మండిపడ్డారు. కావున అర్హత లేని వారిచే స్కిన్ అండ్ ఎయిర్ ప్లాంట్ చికిత్సలు చేస్తున్న సెంటర్లపై చర్యలు తీసుకొని వాటిని రద్దు చేయించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని లేనిపక్షంలో ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో బాధిత మహిళలతో కలిసి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా, స్కిన్ కేర్ సెంటర్స్ మోసాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఏపీ మహిళా సమైక్య నగర నాయకురాలు రేణుక, ప్రభావతి పావ ప్రభావతి, పాల్గొన్నారు.

## వందెమాతరము గీతం దేశభక్తిని, ఐక్యతను జాతీయతను ప్రతిబింబిస్తుంది



**నంద్యాల నవంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి :** వందేమాతము గీతము బారత దేశ స్వాతంత్ర ఉద్యమంలో ప్రజలకు స్పూర్తినిచ్చిన ముఖ్యమైన ఈ గీతమునేటికి 150 వసంతము పూర్తి చేసుకున్న సందర్భముగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అదేశాల మేరకు నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో నంద్యాల జిల్లా యస్‌పి సునీల్‌షెరాన్ అద్వర్యంలో వందేమాతము గీతాలాపన ప్రత్యేక కార్యక్రమము నిర్వహించారు. ఈసందర్భముగా జిల్లా యస్‌పి మాట్లాడుతూ వందేమాతము గీతము 150 సంవత్సరాఉ పూర్తి చేసుకున్న సందర్భముగా స్వతంత్ర ఉద్యమములో ప్రజలకు స్పూర్తినిచ్చిన ఈ గీతము యొక్క ఉద్దేశ్యమును సిబ్బంది వివరించారు. దేశ భక్తి జాతీయస్పూర్తిని పెంపొందించే లక్ష్యంతో నిర్వమించిన ఈకార్యక్రమంలో పోలీసు సిబ్బంది నలందా స్కూలు విద్యార్థులు అంతా ఏకమై వందేమాతరముగీతాన్ని అలపించారు. ఈకార్యక్రమంలో జిల్లా యస్‌పితో పాటు సబ్‌డివిజన్ ఎయస్‌పి యం.జావలి జిల్లా అదనపు యస్‌పి అడ్మిన్ యన్.యుగందర్‌బాబు స్పెషల్ బ్రాంచీ డియస్‌పి శ్రీనివాసరావు, ఇస్పెక్టర్లు మొహన్‌రెడ్డి సూర్యమౌళి ,జీవన్‌బాబు, రిజర్వు ఇస్పెక్టర్లు, మంజూనాద్ ,సురేస్‌బాబు,అర్‌యస్‌ఐలు డిపిఓ సిబ్బంది పోలీసులుస్పెషల్‌పార్టి సిబ్బంది స్కూలు విద్యార్థినీలు పాల్గొన్నారు.

## కోటపాడు గ్రామంలో ఇద్దరిపై కేసు నమోదు

**కొలిమిగుండ్ల, నవంబరు 7, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో శుక్రవారం డబ్బు బాకీ ఉన్నవిషయంలో రాచకుంట చంద్రబాబు అతని తండ్రి ఎర్రన్నలు కలిసి అదే గ్రామానికి చెందిన మర్రిబోయిన వెంకటరాముడు, అతని భార్య భూలక్ష్మీలను కొట్టారని కొలిమిగుండ్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా చంద్రబాబు, ఎర్రన్నపై కేసు నమోదుచేసినట్లు కొలిమిగుండ్ల సిఐ రమేష్‌బాబు తెలిపారు.

## వందేమాతర గీత దేశభక్తిని, ఐక్యతను, జాతీయతను ప్రతిబింస్తుంది



**రుద్రవరం, నవంబరు 7, ప్రభాతవార్తః** వందేమాతర జాతీయ గీతం భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రజలకు స్ఫూర్తినిచ్చిన ముఖ్యమైన పాట. ఈగీతం నేటికి 150వ వసంతం పూర్తిచేసుకున్న సందర ్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వుల మేరకు ఇంచార్జీ ఎంపీడిఓ సుబ్రమణ్యం ఆధ్వర ్యంలో వందేమాతరం గీతాలాపన ప్రత్యేక కార్యక్రమం స్థానిక మండల పరిషత్‌కార్యాలయ అవరణలో శుక్రవారం నిర్వహించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ వందేమాతర గీతం 150 సంవత ్సరాలు పూర్తిచేసుకున్న సందర ్భంగా స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రజలకు స్ఫూర్తినిచ్చిన ఈగీతం యొక్క ముఖ్య ఉద్దేశ్యాని ్న సిబ్బందికి వివరించారు. వందేమాతరం గీతంను స్వర్గీయ బతిన్ చటర్జీ 1852లో రచించిన వందేమాతర గీతాన్ని 1975లో భారతదేశ జాతీయగీతంగా గుర్తించబడిందని దేశస్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటంలో చూపించిన స్ఫూర్తిని త్యాగాన్ని గుర్తుచేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్‌లు షడ్రక్ బాబు, జూనియర్ అసిస్టెంట్ హరికిషన్, మేజర్ పంచాయితీ ఇంచార్జీ కార్యదర్శి రామకృష్ణ, సచివాయం-2 కార్యదర్శి సునీల్‌కుమార్‌రెడ్డి,మండల పరిషత్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వాల్మీకులను ఎస్టీజాబితాలో చేర్చాలి



**కొలిమిగుండ్ల, నవంబరు 7, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని వాల్మీక మౌనదీక్ష రాష్ట్ర అధికార ప్రతినిధి రమణ గోపాల్ మాట్లాడుతూ ఈనెల 9న ఆదివారం నంద్యాల కలెక్టరేట్ సమీపంలో మహర్షి వాల్మీకి రిజరేషన్ ప్రజాసమితి ఆధ్వర్యంలో మౌనదీక్షచేపడుతున్నట్లు వాల్మీకి రిజర్వేషన్ ప్రజా సమితి రాష్ట్ర అధికారప్రతినిధి దేవాలదుల పవన్ గోపాల్ తెలిపారు. 60 సంవత ్సరాలుగా నాయకులు ఎన్నికల ముందు అధికారంలోకి రాగానే వాల్మీకులను ఎస్టీలుగా మారుస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి రాగానే మోసపోయిన వాల్మీకి జాతిని మోసం చేయడం అలవాటుగా మారిందని 2017లో అప్పటి ముఖ్యమంత్రిగాఉన్న చంద్రబాబు నాయుడు ఈరాష్ట్రంలో ప్రాంతీయ వ్యత్యాసంగా ఏజెన్సీ ఐదు జిల్లాల్లో వాల్మీకులు ఎస్టీలుగా 8 జిల్లాల మైదానప్రాంత వాల్మీకులు బీసీలుగా ఉన్నారని సత్యపాల్ కమిటీ రిపోర్టు తెప్పించుకొని అసె ంబ్లీ సాక్షిగా తీర్మాణం చేసి కేంద్రానికి పంపితే రెండు పర్యాయాలు సవరణమీద వెనక్కువస్తే ఒకసారి సవరణ చేసి పంపారు. మళ్లీ పర్యాయం పంపకముందే ప్రభుత్వం మారడం చేత వచ్చిన ప్రభుత్వం చేతులు దులుపుకొని వెళ్లడం మాములుగా ఉందని ఈసందర ్భంగా వారు తెలిపారు.

## రైతులు సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించండి..




**కోసిగి, నవంబరు 7, ప్రభాతవార్త :** రైతులు పంటల సాగులో మేలైన యాజమాన్య పద్దతులను పాటించి వ్యవసాయం చేయాలని జిల్లా వనరుల కేంద్రం సహాయసంచాలకులు వెంకటేశ ్వర్లు, బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయ కర్త రాఘవేంద్రచౌదరిలు అన్నారు.. శుక్రవారం కోసిగిలోనిమండల వ్యవసాయాధికారి కార్యాలయం వద్ద వ్యవసాయాధికారి వరప్రసాద్ అధ్యక్షతన రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.. వారు మాట్లాడుతూ వేరుశనగలో అధిక తేమ ఉండటం వలన మొక్కలు పోషకాలు తీసుకోలేక పైన ఆకులుపాలిపోయినట్లు రైతులు గమనించాలన్నారు.. ఇది సూక్ష్మ పోషకాలైన ఇనుము లోపం వలన జరుగుతుందన్ని తెలిపారు..అయితే వీటి నివారణ కోసం లీటర్ నీటికి ఐదు గ్రాములు అన్నభేది అలాగే లీటర్ నీటికి ఒక గ్రాము నిమ్మఉప్పు, ఐదు గ్రాములు13:0:45 పోషకాలను పిచికారి చేస్తే మొక్క తిరిగి కోలుకుంటుందని తెలిపారు.. దీంతో మంచి దిగుబడులు వస్తాయన్నారు.. ఇకఅధిక వర్షాలకు అధిక తేమ వాతావరణంలో మిరపకాయ కుళ్ల తెగులు ఆశిస్తుందని దీని నివారనకు ముందు జాగ్రత్తగా వర్షంకురిసి ఆ తరువాత ఆగిన వెంటనే కార్బన్‌డజీమ్, మ్యాంకోజెబ్ కలిగిన తెగులు మందును కాయలు తగిచేలా పిచికారిచేసుకున్నట్లైయితే కాయకుళ్ల తెగులును నివారించవచ్చాన్నారు. పత్తి, మిరప, ఉల్లి, వేరుశనగ పంటలలోసస్యరక్షణపై అవగాహన కల్పించారు. ఆదర్శ రైతు సీపీ. ఈరన్న, కోసిగయ్య, నర్సారెడ్డి, అయ్యప్ప, రూతమ్మ, నరసమ్మ, అని ్న గ్రామాల రైతులు పాల్గొన్నారు..

## క్యాన్సర్‌కు భయపడకండి.. అవగాహనతో ముందుకు సాగండి




**ఆళ్లగడ్డ, నవంబరు 7, ప్రభాతవార్తః** క్యాన్సర్‌కు భయపడకుండా వ్యాధిపట్ల అవగాహనతో ముందుకు సాగాలని అహోబిలం ప్రాధమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారులు డా.స్వాతి, డా.లిఖీత్‌రెడ్డిలు తెలిపారు. శుక్రవారం జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత ్సవాన్ని పురస్కరించుకొని అహోబిలం ప్రాధమిక ఆరోగ ్యకేంద్రంలో క్యాన్సర్‌పై విజయం స్కానింగ్‌తో సాధ్యమని క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిని ప్రారంభదశలో గుర్తించి చికిత్సపొందడం వల్ల త్వరగా కోలుకోవడంతో పాటు ఎక్కవకాలం జీవించే అవకాశం ఉంటుందన్నారు. క్యాన్సర్ వ్యాధి ముఖ్యంగా ఆడవాళ్లలో నోరు, రొమ్ము, గర్భాశయ ముఖక్యాన్సర్ వ్యాధులు రోజు రోజుకు పెరుగుతున్నాయన్నారు. ఇలా పెరగడానికి క్యాన్సర్ వ్యాధుల లక్షణాలు వాటిని గుర్తించే విషయాలపట్ల అవగాహన లేకపోవడం అన్నారు. క్యాన్సర్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ముందుకు సాగాలన్నారు. అనంతరం బాచేపల్లి, ఆర్ కృష్ణాపురం, జి జంబులదిన్నె, ఓబులంపల్లె, మిట్టపల్లె, హెల్త్ అండ్ హెల్‌నెస్ సెంటర్‌లలో కూడ క్యాన్సర్ వ్యాధి నివారణ, నియంత్రణ చర్యలపై అవగాహన కార్యక్రమాల నిర్వహించారు. కమ్యూనిటీ హెల్త్ అఫీసర్ సుగుణ, డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ అఫీసర్ వెంకటరమణ, స్టాఫ్ నర్సు ధనలక్ష్మీ, ఫార్మసీ అఫీసర్ వాసవి, ల్యాబ్ టెక్నిషియన్ అనిల్, సుశీల, పద్మజ, ఆశోక్, జో ్యతి, ఆరోగ్యకార్యదర్శులు లక్ష్మీకళ, వెంకటరమణమ్మ, రాణి, వెంకటమ్మ, హేమలత, హుస్సేన్, టి స్వర్ణలత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుమ్మలూరు విద్యార్థిని రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ఎంపిక



**పాములపాడు, నవంబరు 7, ప్రభాతవార్తః** పాములపాడు మండలం తుమ్మలూరు జడ్పీహెచ్ హైస్కూల్ విద్యార్థిని పి.పల్లవి వాలీబాల్ క్రీడా పోటీలకు రాష్ట్రస్థాయిలో ఎంపికయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలరాజు తెలిపారు. ఆయన మాట్లాడుతూ నవంబరు 6న కర్నూలులో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు పల్లవి ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పల్లవి ఎంపికపట్ల పాములపాడు జడ్పీటిసి జ్యోతి రామలింగేశ్వర్‌రెడ్డి, తుమ్మలూరు సర్పంచ్ వరప్రసాద్‌రావు, ప్రధానోపాధ్యాయుడు బాలరాజు, ఉపాధ్యాయులు పక్కీరయ్య, ప్రభావతమ్మ, కవితమ్మ, పల్లవిని అభినందించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో కూడ అత్యంత ప్రతిభకనబరిచి జాతీయస్థాయికి ఎంపికై పాఠశాలకు, గ్రామానికి తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు.

## ఆదోని ఆర్టీసీ డిపోలో వందేమాతరం గీతాలాపన



**ఆదోనిలీగల్, నవంబరు07, ప్రభాతవార్త;** ప్రతిఒక్కరూ వందేమాతరం జాతీయ గీతం గొప్పతనాన్ని తెలుసుకోవాలని ఆదోని ఆర్టీసీ డిపో మేనేజర్ మహమ్మద్ రఫి పిలుపునిచ్చారు. వందేమాతరం జాతీయ గీతం 150వ స్మారకోత్సవం సందర్భంగా శుక్రవారం స్థా ్ధఇక డిపోలో ఉద్యోగస్తులు భారీ సంఖ్యలో పాల్గొని దేశభక్తి మరియు జాతీయ గౌరవాన్ని చాటిచెప్పే వందేమాతరం గీతాన్ని ఆలపించి వందేమాతరం ప్రాముఖ్యతను సందేశాన్ని తెలియజేశారు. డిపో మేనేజర్ మాట్లాడుతూ వందేమాతరం గీతం పవిత్రకు, దేశ గౌరవానికి నిదర్శనమన్నారు. దేశ రచయిత బకింగ్ చంద్రఛటర్జీ ఈ వందేమాతరం గీతాన్ని రచించి దేశానికి అంకితం చేసిన రోజు అని చెప్పారు. ఇద రోజున ఆ గీతాన్ని పాడి ఆలపించాడని గుర్తు చేశారు. దేశ సంస్కృతిని, సంప్రదాయాన్ని గుర్తు చేసి ప్రతిఒక్కరూ గౌరవించుకునే రోజు అని తెలిపారు. డిపోలోని కార్యాలయ సిబ్బంది, డిపోలో పని చేస్తున్న బస్సు డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజీ సెక్యూరిటీ తదితరులు గీతాన్ని భక్తిశ్రద్ధలతో ఆలపించారు.

## పత్తి రైతుల రాష్ట్రస్థాయి సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

**– ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.నాగేంద్రయ్య**



**దేవనకొండ, నవంబరు07, ప్రభాతవార్త;** ఈనెల 18, 19వ తేదీల్లో ఆదోనిలో జరిగే పత్తి రైతుల రాష్ట్రస్థాయి సమ్మేళనంలో అధిక సంఖ్యలో పత్తి రైతులు పాల్గొని జయప్రదం చేయాలని ఏపీ రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కె.నాగేంద్రయ్య, ఏపీ రైతు సంఘం మండల గౌరవాధ్యక్షులు వై.కందప్పలు పిలుపునిచ్చారు. శుక్రవారం దేవనకొండలో పత్తి పత్తి రైతుల రాష్ట్రస్థాయి సమ్మేళనానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పత్తి రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్రస్థాయిలో సమ్మేళనం ఆదోనిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతాంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ కోసం ఈ సమ్మేళనం నిర్వహిస్తున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలకు రైతులు కలిసి రావాలన్నారు. ఇటీవల కురిసిన అధిక వర్షాల కారణంగా పత్తి రైతులు పూర్తిగా నష్టపోయారన్నారు.పత్తి రైతులను ఆదుకోవాలని, పత్తి రైతులకు అండగా ఈనెల 18, 19వ తేదీల్లో ఆదోనిలో చేపట్టే రాష్ట్రస్థాయి సమ్మేళనంలో అధికంగా పత్తి రైతులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు నాగేశ్వరరావు, వీరాంజి, భాస్కర్, రైతులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం



**గడివేముల, నవంబరు07, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో శుక్రవారం క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ ఎం.రామేశ్వరరావు, పాఠశాల ఏఓ ఎం.బి.ఎన్. రాఘవేంద్రరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.



పాఠశాల కరస్పాండెంట్ ఎం.రామేశ్వరరావు మాట్లాడుతూ మానవ జీవనశైలి, వివిధ రకాల ఆహారపు అలవాట్ల వల్ల పురుషులు, మహిళలు అనే లింగబేధం లేకుండా ప్రస్తుతం చాలామంది అనేక రకాల క్యాన్సర్‌ల బారిన పడుతున్నారన్నారు. క్యాన్సర్ ఎవరికి ఎప్పుడు ఎందుకు ఎలా వస్తుందో చెప్పలేమన్నారు. క్యాన్సర్ శరీరంలోని ఏ భాగంలోనైనా రావొచ్చని, నోరు, చాతి, శ్వాసకోస, పేగు, జీర్ణక్రియ, కాలేయ క్యాన్సర్ వంటి వందకు పైగా క్యాన్సర్ రకాలు ఉన్నాయన్నారు. అయితే గడిచిన 30 సంవత్సరాల్లో ప్రపంచవ్యాప్తంగా 50 ఏళ్లలోపు వయస్సు గల వారిలో క్యాన్సర్ కేసులు ఏకంగా 72 శాతం పెరిగాయన్నారు. దీంతో ఈ వ్యాధి ప్రభావం ఎలా వ్యాపిస్తుందో తెలుస్తుందన్నారు. ప్రజలు మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలన్నారు. జంక్‌ఫుడ్‌ను తీసుకోరాదన్నారు. జీవనశైలిని మార్చుకోవాలన్నారు. ప్రతిరోజూ యోగా, ధ్యానం చేయాలన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## న్యాయ విజ్ఞాన సదస్సు



**కర్నూలు, నవంబర్ 07, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి సూచనల మేరకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శివరాం నవంబర్ 9న జాతీయ న్యాయ సేవ దినోత్సవంను పురస్కరించుకొని శుక్రవారం రోజున కర్నూలు నందు గల కేవిఆర్ కాలేజ్ ఆఫ్ క్లస్టర్ యూనివర్సిటీ నందు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శివరాం మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవ దినోత్సవ ప్రత్యేకత ను, సైబర్ చట్టాలు మరియు క్రిమినల్ చట్టాల గురించి ఉచిత న్యాయ సేవలు న్యాయ సేవ అధికార సంస్థ నుంచి ఎలా పొందాలో వివరించారు. అనంతరం లీగల్ సర్వీసెస్ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు మాట్లాడుతూ ఎవరికైనా చట్టపరమైన న్యాయ సహాయం కావాలంటే లీగల్ సర్వీసెస్ టోల్ ఫ్రీ నెంబర్ 15100 కాల్ చేసి పొందవచ్చు అని తెలిపారు. ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే. వి. వెంకట రెడ్డి, పొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్ అధ్యాపకులు డాక్టర్ శాహితి, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన విద్యార్థుల కుటుంబాలకు పీఠాధిపతి భరోసా

**మంత్రాలయం, నవంబరు07, ప్రభాతవార్త;** గత ఏడాది జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన మంత్రా లయం పీఠానికి చెందిన నలుగురు విద్యార్థుల తల్లిదండ్రులకు పీఠాధిపతులు శ్రీశ్రీ సుబుదేంద్రతీర్థ శ్రీపాదులు, శ్రీ రాఘవేంద్రస్వాముల వారి ప్రసాదంగా ఒక్కొక్కరికి రూ.5 లక్షు ఎఫ్‌డీ రూపంలో శుక్రవారం అందజేశారు. నలుగురి కుటుంబాలకు శ్రీమఠంలో ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు.



**CHANGE OF SURNAME**
1.Old Name. SHAIK SABIYA. New Name.Appibaigari Sabiya.W/0 Shaik Mohammed Riyaz Ahamad. Address.H.no 18-146(3),Shair Ahmed street,velugodu,(post) Nandyal (D.T),518533,Andhra Pradesh.
I have changed my name as Appibaigari Sabiya(new name),w/o Shaik Mohammed Riyaz Ahamad.Here after my name is know as Appibaigari Sabiya (new name)w/o Shaik Mohammed Riyaz Ahamad.

# బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో నిబంధనలు పాటించాలి..

**: ఆసుపత్రులు, ల్యాబ్‌లు, క్లినిక్‌లకు కాలుష్య నియంత్రణ మండలి మార్గదర్శకాలు ..**
**: వైద్య వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశాలు**




**కర్నూలు, నవంబర్ 7, ప్రభాతవార్త :**
జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, ల్యాబ్‌లు, క్లినిక్‌లు మరియు డయాగ్నస్టిక్ సెంటర్లు బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి జారీ చేసిన నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఆసుపత్రులు చట్టపరమైన నిబంధనలను ఖచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోగులు, సిబ్బంది మరియు ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా వైద్య వ్యర్థాలను సక్రమంగా వేరు చేసి, శాస్త్రీయంగా నిర్వర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ఆసుపత్రులలో కాలం చెల్లిన మందులను సక్రమంగా ధ్వంసం చేయడం తప్పనిసరి అని, సాధారణ చెత్తతో కలిపి పారవేయడం పర్యావరణానికి మరియు ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పు కలిగిస్తుందని హెచ్చరించారు. బయోమెడికల్ వేస్ట్ ట్రీట్మెంట్ ప్లాంట్ ప్రతినిధుల నుండి కలెక్టర్ వారి పనితీరును అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో నాలుగు వాహనాల ద్వారా ఆసుపత్రుల నుండి వేస్ట్ సేకరించి నిర్వీర్యం చేస్తున్నట్లు ప్రతినిధులు తెలిపారు. ఆదోని ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్‌తో ఫోన్ ద్వారా అక్కడి నిర్వహణ విధానంపై కూడా సమీక్ష చేపట్టారు. అలాగే ఆసుపత్రుల చెత్తను రెడ్, యెల్లో, బ్లూ, వైట్ రంగుల బ్యాగుల్లో వేరు చేయడం తప్పనిసరి అని కలెక్టర్ తెలిపారు. ఇంజెక్షన్ సూదులు, పత్తి, గ్లౌవ్స్, శరీర వ్యర్థాలు వంటి బయోమెడికల్ వ్యర్థాలను వేర్వేరు సంచుల్లో వేరు చేయడం వ్యర్థాల శాస్త్రీయ నిర్వాహణకు కీలకమని పేర్కొన్నారు. ప్రతి ఆసుపత్రి, క్లినిక్, ల్యాబ్ తమ వద్ద ఉత్పత్తి అయ్యే బయోమెడికల్ వ్యర్థాల వివరాలను బయోమెడికల్ వేస్ట్ మానేజ్మెంట్ యాప్‌లో ప్రతిరోజూ నమోదు చేయాలని, డేటా ఎంట్రీ చేయని సంస్థలపై కాలుష్య నియంత్రణ మండలి చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. కాలుష్య నియంత్రణ మండలి ఈఈ కిషోర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ భాస్కర్, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్ చంద్రమోహన్ రెడ్డి, డిసిహెచ్ఎస్ డాక్టర్ జఫ్రుల్లా, జి.జి.హెచ్. సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఐఎంఏ ప్రతినిధి డాక్టర్ వేణుగోపాల్, కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు, గూడూరు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# వందేమాతరం జాతీయ గేయానికి 150 ఏళ్లు..

**: డీపీఓలో వందేమాతరం గీతం సామూహిక ఆలాపన..**
**: దేశభక్తి, జాతీయత భావాల పెంచాలి : జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



**కర్నూలు, నవంబర్ 7, ప్రభాతవార్త :**
భారత స్వాతంత్ర్య సమరానికి ప్రేరణనిచ్చిన వందేమాతరం జాతీయ గేయం రచనకు 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో వందేమాతరం గీతం సామూహికంగా ఆలపించారు. 1875 నవంబర్ 7న బంకిమ్‌చంద్ర ఛటర్జీ రచించిన ఈ గీతం భారత స్వాతంత్ర్య పోరాట యోధులకు అపారమైన స్ఫూర్తినిచ్చిందని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. వందేమాతరం గీతం దేశభక్తిని, జాతీయత భావాలను ప్రోత్సహించిందని, ప్రతి పౌరుడు దేశాభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణ మోహన్, డిఎస్పీ బాబు ప్రసాద్, హోంగార్డు డిఎస్పీ ప్రసాద్, డిపిఓ ఏఓ విజయలక్ష్మీతో పాటు సిఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్సైలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఐజి నంద్యాల రైల్వే ఆర్పిఎఫ్ పోలీస్ స్టేషన్ సందర్శన



**నంద్యాల, నవంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి :**
నంద్యాల రైల్వే స్టేషన్లో ఐజి ఆరోమా సింగ్ టాకూర్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ నంద్యాల పోలీస్ స్టేషన్ నందు కొత్తగా నిర్మించిన ఆర్పిఎఫ్ స్టాఫ్ రూమ్ మరియు విశ్రాంతి గదిని ప్రారంభించారు. రైల్వే స్టేషన్ అభివృద్ధిలో భాగంగా రైల్వే ఆస్తులను కాపాడుతూ రైల్వే భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం.రైల్వేస్టేషన్లో ప్రయాణికుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అలాగే రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.ప్రయాణికుల భద్రతలో భాగంగా రైల్వే బోగిలో భద్రతా ప్రమాణాలను దృష్టిలో పెట్టుకొని బోగిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఐజి ఆరోమా సింగ్ టాకూర్ తెలిపారు...ఏఎస్సి శైలేష్ కుమార్, డి.రవీంద్రనాథ్ రైల్వే ఇన్స్పెక్టర్ నంద్యాల మరియు సిబ్బంది,

# వాట్సప్ గవర్నెన్స్ సేవలపై ఇంటింటి ప్రచారం ..

**: ప్రతి శుక్రవారం సిబ్బందిచే అవగాహన కార్యక్రమం**
**: మున్సిపల్, గ్రామస్థాయి అధికారులకు కలెక్టర్ ఆదేశాలు**

**కర్నూలు, నవంబర్ 07, ప్రభాతవార్త :**
జిల్లాలోని వంద శాతం కుటుంబాలు వాట్సప్ గవర్నెన్స్ సేవలను వినియోగించుకునేలా నేటి (7 వ తేదీ) నుండి ప్రతి శుక్రవారం ఇంటింటి ప్రచారం ప్రారంభమైందని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ప్రజలకు సేవల వినియోగంపై అవగాహన కల్పించనున్నారు. ప్రతి కుటుంబం“మన మిత్ర” యాప్ ద్వారా వాట్సప్ గవర్నెన్స్ సేవలు వినియోగించుకునేలా సచివాలయ ఉద్యోగులు ఇంటింటికీ వెళ్లి ప్రదర్శనలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు తగిన చర్యలు తీసుకోవాలని, జడ్పీ సీఈవో, డివిజనల్ లెవెల్ డెవలప్మెంట్ అధికారులు (డీఎల్డివోలు) పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లి ఒక సేవ అయినా ప్రజలతో చేయించి, ఆ ఫోటోలను ఆన్ లైన్ లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా క్యూ ఆర్ కోడ్‌లు ప్రదర్శించడం, కరపత్రాలు పంపిణీ చేయడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. వీఆర్వోలు, విలేజ్ సర్వే అసిస్టెంట్లు, వార్డ్ రెవెన్యూ సెక్రటరీలు రెవెన్యూ, భూసంబంధిత సేవలపై అవగాహన కల్పించాలన్నారు. ఎనర్జీ అసిస్టెంట్లు, ఎనర్జీ సెక్రటరీలు విద్యుత్ బిల్లు చెల్లింపులు, కొత్త కనెక్షన్లు వంటి అంశాలను వివరించాలన్నారు. వ్యవసాయం, ఉద్యాన, పశుసంవర్ధక, ఫిషరీస్, ఆరోగ్య శాఖ సిబ్బంది ఆయా శాఖలకు సంబంధించిన వాట్సప్ గవర్నెన్స్ సేవలపై ప్రజలకు వివరాలు అందించాలన్నారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా సులభంగా ఆన్లైన్ ద్వారా సేవలు పొందేలా చేయడం ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు.

# గడివేముల పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఏఎస్పీ

**– పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయండి**
**– ఏఎస్పీ ఎం.జావళి ఆల్ఫోన్స్**

**గడివేముల, నవంబరు07, ప్రభాతవార్త;**



మండలకేంద్రమైన గడివేములలోని పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం.జావళి ఆల్ఫోన్స్ తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్‌లోని రికార్డులను తనిఖీ చేసి, పెండింగ్ కేసుల వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌లోని ప్రాంగణం, లాక్ అప్, రికార్డులు, ప్రాపర్టీ స్టోరేజ్ రూమ్, కేస్ డైరీ ఫైళ్లను సమగ్రంగా పరిశీలించడం జరిగిందన్నారు. సాధారణ తనిఖీల్లో భాగంగా పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశామన్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. గ్రామాల్లో అల్లర్లు, గొడవలు జరగకుండా పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఏఎస్పీ వెంట పాణ్యం సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, గడివేముల ఎస్ఐ సి.సి.నాగార్జునరెడ్డి, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# కస్తూరిబా విద్యార్థిని అదృశ్యం

**చాగలమర్రి, నవంబరు 7, ప్రభాతవార్తః**
చాగలమర్రి పట్టణ సమీపంలో ఉన్న కస్తూరిబాగాంధీ విద్యాలయంలో చదువుతున్న సుస్మప్రియ అదృశ్యమైన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే. మండల పరిధిలో కదిరిపురం తాండకుచెందిన ఈశ్వరయ్య, వెంకటలక్ష్మీ దంపతుల కుమార్తె 14 సంవత స్రాల వయసు గల సుస్మప్రియ 6వ తరగతిలో సీటు సాధించి గురుకుల విద్యాలయంలో చదువుకుంది. ఈబాలిక గతంలో కూడ ఒకసారికి ఏవరికి చెప్పకుండా తమగ్రామానికి వెళ్లింది. శుక్రవారం కూడ ఏవ్వరికి చెప్పకుండా కస్తూరిబా విద్యాలయం నుండి ఉదయం 6 గంటల ప్రాంతంలో వెళ్లిపోయింది. ఈ విషయాన్ని ఉపాధ్యాయులు బాలికల తల్లిదండ్రులకు తెలిపారు. దీంతో కుటుంబీకులు పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదుచేయడంతో ఎస్ఐ సురేష్ విచారణ చేసి పోలీస్ బృందాలతో వివిధ ప్రాంతాల్లో గాలింపు చేపట్టారు.

# అవినీతి అధికారులపై చర్యలు: ఉపలోకాయుక్త జస్టిస్ పి రజిని

**: తూర్పుగోదావరి జిల్లాలో పంచాయితీ నిధుల దుర్వినియోగం పై విచారణ ..**
**: పంచాయితీ రాజ్ శాఖలో పదిమంది అధికారులపై క్రమశిక్షణా చర్యలు ప్రారంభం ..**
**: ఎనిమిది మంది అధికారులపై చర్యలు పూర్తయ్యాయి, ఇద్దరిపై ప్రక్రియ కొనసాగుతోంది**

**కర్నూలు, నవంబర్ 7, ప్రభాతవార్త :**
గ్రామపంచాయతీ నిధులు, లేఔట్ల విషయంలో అక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపలోకాయుక్త జస్టిస్ పి రజిని తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం గ్రామీణ మండల పరిధిలోని బొమ్మూరు, కాతేరు, హుకుంపేట మరియు పిడింగొయ్యి గ్రామ పంచాయితీలలో పంచాయితీ నిధుల దుర్వినియోగం, అక్రమ లేఅవుట్లు మరియు అనధికార నిర్మాణాలపై మచిలీపట్నంకు చెందిన జె. శ్రీనివాస గౌడ్ దాఖలు చేసిన ఫిర్యాదులపై ఉపలోకాయుక్త పి. రజిని ఉత్తర్వులు జారీ చేశారు. ఫిర్యాదుల సంఖ్యలు 337/2020/బి1 మరియు 706/2024/బి1 ఆధారంగా విచారణ జరిపి, ప్రభుత్వ ఉత్తర్వులు మరియు విజిలెన్స్ నివేదికలను పరిశీలించిన అనంతరం పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖకు చెందిన పది మంది అధికారులపై క్రమశిక్షణా చర్యలు ప్రారంభమయ్యాయి. అందులో ఎనిమిది మంది అధికారులపై చర్యలు పూర్తి కాగా, ఇద్దరిపై ఇంకా విచారణ కొనసాగుతోంది. ఈ క్రమంలో డివిజనల్ స్థాయి పంచాయితీ అధికారి కె. పి. చంద్రశేఖర్‌పై రెండు వార్షిక గ్రేడ్ ఇంక్రిమెంట్లను నిలిపివేశారు . మరొక అధికారి మీద పెన్షన్‌లో 5 శాతం శాశ్వత కోత విధించేందుకు షోకాజ్ నోటీసు జారీ చేశారు. విజయరాజుపై ప్రధాన జరిమానా విధించేందుకు ఏపీపీఎస్సీ అనుమతి కోరారు. ఇతర అధికారులైన పి. రామ ప్రసాద రావు, జి. బెనార్ ఎడ్వర్డ్, ఎస్. రామ మోహనరావు, బి. మహేశ్వర ప్రతాప్, డి. శ్రీనివాసరావు మరియు ఎస్. సుభాషిణీలపై కూడా క్రమశిక్షణా చర్యలు తీసుకున్నారు. మిగిలిన అధికారులపై తీసుకున్న చర్యలపై తుది నివేదికను 2024 జనవరి 26లోపు సమర్పించాలని పంచాయితీ రాజ్ శాఖ కమిషనర్ మరియు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఉపలోకాయుక్త ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం సూచించిన నియమాలు మరియు సిఫార్సులకు అనుగుణంగా క్రమశిక్షణా చర్యలు తీసుకున్న నేపథ్యంలో ఈ ఫిర్యాదును మూసివేయాలని నిర్ణయించారు.

# నిత్యమై.. నిఖిలమై..!

**: తెల్లదొరల గుండెల్లో గునపం..**
**వందేమాతరం గీతం..**
**: వందేమాతరం గీతానికి 150 వసంతాలు..**

**కోసిగి, నవంబరు 7, ప్రభాతవార్త :**
“వందేమాతరం..ప్రతి భారతీయుడి చెవిన పడగానే ఒళ్లంతా అద్భుత భావోద్వేగం..దేశభక్తితో ఉప్పొంగిపోతుంది..ఆలపించేటప్పుడుపెదవులపై నుంచి కాకుండా.. తనువెల్లా ప్రతి అణువు నుంచి వందేమాతరం మారుమోగుతుంది..ఇది దేశభక్తి గీతం మాత్రమేకాదు..ఇది భారతదేశ భౌగోళిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక సంపదను వర్ణించే అద్భుతమైన వర్ణన.. ప్రతి పదం మన దేశంలోనిఅణువణువూ నింపుకున్న వైభవాన్ని వివరిస్తుంది.. ఈ గేయ రచన బంకిం చంద్ర ఛటర్జీ రాసారు..ఆ శుభ ఘట్టం జరిగి నేటికి 150 వసంతాలు పూర్తయ్యాయి..పౌరులంతా నిత్యమై..నిఖిలమై..నిలిచి ఉండే దాక ఈ గేయాన్ని ఆలపించి,, అనిర్వచనీయమైనఅనుభూతి పొందడంలో ఎంతో ఆనందం ఉంది”..
ఈ వందేమాతరం గేయంను ప్రతి భారతీయుడు పాడుతుండడంతో అప్పటి తెల్లదొరల గుండెల్లో గునపాలు దిగేవి.. భారతదేశప్రాముఖ్యతను తెలిపే ఈ వందేమాతరం గీతం ప్రజల్లోకి చొచ్చుకుని పోయింది.. ఎవ వ్వరి నోట విన్నా ఈ వందేమాతరం గీతమే..ఎక్కడ చూసినా ఈ వందేమాతరమే అంటూ దేశమంతటా ఊపుఊపింది.. దీంతో తెల్లదొరలు తెల్లబోయారు.. భారతమాతకు వందనం చేసే విధంగా ఉన్న ఈ గీతంతో ప్రజల్లో చైతన్యం వచ్చింది.. సుజలం.. సుఫలం, మలయజ శీతలాం అంటూ నినాదిస్తూ సస్యశ్యామలం..శుభ్రజ్యోత్స్నా పులకిత యామినీగా కొలుస్తూనే పుల్లకుసుమిత ద్రుమదల శోభినీం అని కొనియాడబడింది..
ఈ విధంగా వందేమాతరం కేవలం పదాల అమరిక కాదు..ఇది మన దేశం సమగ్ర స్వరూపాన్ని, శక్తిని, సౌందర్యాన్ని, ఆధ్యాత్మికతనుప్రతిబింబించే ఒక పవిత్ర భావాల కూర్పు..

**కోసిగి పోలీసుల ఆధ్వర్యంలో:**
కోసిగి సిఐ మంజునాథ్, ఎస్ఐ రమేష్‌రెడ్డిల ఆధ్వర్యంలో శుక్రవారం 150 వసంతాల వందేమాతరం గీతంపై అవగాహన సదస్సును నిర్వహించారు.. ముందుగా వందేమాతరం గీతంను ఆలపించి వాటి భావాలను వివరించారు.. ఈ సందర్భంగా సిఐ మంజునాథ్‌మాట్లాడుతూ వందేమాతరం గీత రచయిత బంకించంద్ర చటర్జీ ఆయన పోరాట పటిమను న్యాయవాది వృత్తిలో ఆయన చూపిన ధైర్యం, బ్రిటిష్‌వారితో పోరాడిన తెగువ గురించి వివరించారు.. రవీంద్రనాథ్ ఠాగూరు, బిపిన్ చంద్రపాల్ వంటి మహనీయులు వందేమాతరాన్ని ప్రాచుర్యంలోకి తీసుకువచ్చారని, ఆ రోజుల్లో వందేమాతరం ఉద్యమం స్వాతంత్ర్య పోరాట వీరులకు ఒక ఉత్తేజాన్ని అందించి పోరాటానికి మంచి చైతన్నాన్ని కలిగించిన గీతంగా వందేమాతరం అన్నారు..ఇక స్వాతంత్ర్యానందరం ఈ గీతాన్ని జాతీయ గీతంగా మన రాజ్యాంగంలో ఆమోదించుకుని నాటి నుండి ప్రతి రోజు అన్ని కార్యక్రమాల్లో మొదటగా వందేమాతరంగీతం ఆలపిస్తూ గౌరవిస్తున్నామన్నారు.. బ్రిటిష్ వారిచే బంకించంద్ర చటర్జీ తనకు జరిగిన అవమానానికి బదులుగా మన దేశంఉన్నత్యాన్ని తెలియజేసే విధంగా ఈ గీతాని్న రాయడం జరిగిందన్నారు..



# వందేమాతరం గీతం స్ఫూర్తిని కొనసాగిద్దాం -ఎమ్మెల్యే

**నందికొట్కూరు, నవంబరు 7,ప్రభాతవార్త:**
వందేమాతరం గీతం స్ఫూర్తిని కొనసాగిద్దాం మన వారసత్వాన్ని చాటుకుందాం అని నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య పిలుపు నిచ్చారు. శుక్రవారం వందేమాతరం 150వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక పటేల్ సెంటర్ నందు మన జాతి గర్వగీతమైన వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి అయిన సంధర్భంగా ప్రభుత్వ అధికారులు, యువత, మహిళలు, విద్యార్థులు, అన్ని రాజకీయ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ఏకస్వరంగా వందేమాతరం గీతం ఆలపించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు జనగణమన తో సమానమైన వందేమాతం గీతం అవిర్భవించి 150 ఏళ్ళు అయిందని, బెంగాలీ రచయిత బంకించంద్ర ఛటర్జీ 1875లో రాసిన వందేమాతరం గీతం భారత స్వాతంత్ర పోరాటంలో ఓ నినాదంలా మారి భారతీయులందరిలో చైతన్యాన్ని నింపింది అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎస్.బేబి, ఎంపిడిఓ సుబ్రమణ్యం శర్మ,




ఎంఈఓ రామిరెడ్డి, కౌన్సిలర్ మొల్ల జాకీర్ హుస్సేన్, టిడిపి మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, పలుచాని మహేశ్వర్‌రెడ్డి, జనసేన నాయకులు రవికుమార్, బిజెపి నాయకులు వెంకట్, టిడిపి మహిళా సంఘం నాయకులు డా.వనజ, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

# పొదుపు మహిళలకు కుచ్చటోపీ.. పోలీస్టేషన్‌లో ఫిర్యాదుచేసిన మహిళలు

**మహానంది, నవంబరు 7, ప్రభాతవార్తః**
పొదుపు సంఘాలలో చేరితే ఆర్థికపరిస్థితి బాగుండటమే కాక ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని నమ్మిన మహిళలకు చుక్కెదురైంది, కష్టపడి సంపాదించిన సొమ్ము నెల నెల జమచేస్తున్నా తమ ఖాతాకుచేరకుండా పక్కదారి పట్టిస్తున్నట్లు తెలుసుకున్న మహిళలు పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని ఫిర్యాదు చేశారు. శ్రీశైలం నియోజకవర్గ మహానంది మండల పరిధిలోని గోపవరం గ్రామంలో ఉన్న పొదుపు సంఘాల డబ్బులను గాజుపల్లె బ్యాంకులో జమచేసి బిసి కాజేసినట్లు మహిళలు అరోపించారు. పొదుపు మహిళలు తమ ఖాతాల్లో డబ్బులు జమకాలేదని తెలుసుకొని నివ్వెరబోయారు. ఐదు పొదుపు సంఘాల నుండి రూ.7 లక్షలు పైనే కాజేసినట్లు సమాచారం. విషయం గుట్టురట్టు




కావడంతో కొన్నిపొదుపు సంఘాలకు డబ్బులు చెల్లించినట్లు తెలుస్తోంది. ఇంకా దాదాపు రూ.3 లక్షలు చెల్లించకపోవడంతో పొదుపు మహిళలు శుక్రవారం మహానంది పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. ఇందులో ఒకరి ప్రమేయమే ఉందా? ఇంకా పొదుపు సంఘాల అధికారుల ప్రమేయం ఉందా అన్న విషయాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది. గతంలో కూడ ఒక బుక్ కీపర్ లక్షల రూపాయలు పొదుపు సంఘాల నుండి కాజేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అధికారులు కూడ అవినీతికి పాల్పడినవారికి మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా పొదుపు మహిళలకు న్యాయం జరుగుతుందా? రాజకీయ అండదండలతో అసలు విషయాన్ని అధికారులు తొక్కేస్తారా వేచిచూడాల్సిందే.

# దర్యాప్తు వేగవంతం చేయండి

**నంద్యాల, నవంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి**
అధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దర్యప్తులు వేగవంతము చేయాలని,అలాగే గ్రేవ్ క్రైమ్ కేసులలో గత ముద్దాయిల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని నిర్ణిత గడువు లోపల దర్యాప్తు ముగించాలని జిల్లా యస్.పి సునీల్‌షేరాన్ పోలీసు అదికారులను అదేశించారు. శుక్రవారము యస్‌పి కార్యాలయంలో జిల్లా వ్యాప్తంగా ఉన్నగ్రేవ్ మరియు పెండింగుకేసుల ఇన్వెస్టిగేషన్ అదికారులతోయస్‌పి సమీక్ష నిర్వహించారు. ఈసందర్భముగా యస్‌పి మాట్లాడుతూ పెండింగు కేసులను



ముఖ్యంగా మర్డర్ గ్రేవ్ క్రైమ్‌కేసులను త్వరిత గతిన పరిస్కరించాలన్నారు.నేర పరిశోదనలో అధునిక సాంకేతిక శాస్త్రియ పద్దతులను ఉపయోగించి పోక్సో కేసుల్లో చార్జిషీట్ త్వరగా డాఖలు చేసి ముద్దాయిలకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని అదేశించారు. యఫ్‌యస్‌యల్ రిపోర్టు వచ్చిన కేసుల్లో చార్జిషీట్ గౌరవ కోర్టు వారి నుండి తిరస్కరణకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతము నమోదైన కేసుల్లో నిందితుల అరెస్టు ,కేసుల దర్యాప్తు వాటి వివరాలు మరియు పురోగతి పై వివరాలను అడిగి పలుసూచనలు చేశారు. గ్రేవ్ కేసులు, యుఐ కేసులు, పిటి కేసులు, మర్డర్ కేసులు సైబర్‌క్రైమ్ కేసులు ,పోక్స్ కేసులు,మిస్సింగ్ కేసులు ఎస్సి యస్‌టి కేసులపై ఇంత వరకు జరిగిన దర్యాప్తు మరియు పురోగతిపై యస్‌పి అరా తీశారు. మరియుక్రిమినల్ ఇంటిలిజెన్స్ సిస్టం (సిఐయస్) అప్లికేషన్‌లో ఎప్పటికప్పుడు చెక్ చేసుకుని కేసుల్లో పురోగతి సాదించాలన్నారు.రహదారి ప్రమాదాల నివారణ కొరకు చేయుచున్న స్పెషల్ డ్రైవ్‌పై ప్రత్యేక శ్రద్ధ ఉంచి మైనరు డ్రైవింగ్ ఓవర్ స్పీడ్, డ్రంక్ అండ్ డ్రైవ్ స్టాప్ అండ్ ఫేస్ వాస్ ప్రత్యేక కార్యాచరణ రూపొందించి చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమములో జిల్లా యస్‌పితో, అదనపు యస్‌పి యస్.యు గందర్‌బాబు, నంద్యాల సబ్ డివిజన్ ఎయస్ యం.జావలి అళ్లగడ్డ డియస్‌పి ప్రమోద్, సిఐలు, యస్ఐలు పాల్గొన్నారు.

# టిడిపి పార్టీ.. ఎప్పుడు ప్రజలతోనే ఉంటుంది.

**మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇంచార్జ్ కొంకా మీనాక్షి నాయుడు.**




**ఆదోని నవంబర్ 09 ప్రభాతవార్త :**
తెలుగుదేశం పార్టీ ప్రజలతోనే ప్రజల్లోనే ఉంటుందని మాజీ ఎమ్మెల్యే ఆదోని టిడిపి ఇంచార్జ్ కొంక మీనాక్షి నాయుడు అన్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే నేషనల్ ఆధ్వర్యంలో స్వగృహం నందు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి భూమి సమస్యలు సమస్యలు పై అధిక సంఖ్యలో వినతులు వచ్చాయని తెలిపారు. ప్రతి శుక్రవారం ప్రజాదర్బార్ ఉంటుందని ప్రజలకు ఏ సమస్య ఉన్న నేరుగా వచ్చి తమ అర్జీ రూపంలో తెలియజేస్తే సమస్యల పై సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కార మార్గాన్ని చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు. ఏపీ కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప. టిడిపి యువ నాయకులు సిద్ధార్థ నాయుడు. ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ. వేసా కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు. బసాపురం రామస్వామి. మండల అధ్యక్షుడు శివప్ప. తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి తదితరులు పాల్గొన్నారు

# వందేమాతర గీతం అలపిస్తే మనసు పులకరిస్తుంది



**నంద్యాల, నవంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి**
వందేమాతర గీతము అలపిస్తే మనస్సు ఉలకరిస్తుందని జిల్లా బిజేపి అద్యక్షులు అబిరుచి మధు అన్నారు. వందేమాతర గీతము 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్బముగా స్థానిక ప్రభుత్వం డిగ్రీ కాలేజిలో ప్రిన్సుపాల్ అద్యక్షతన వందేమాతర గీతము 1501వ వసంతోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమమునకు జిల్లా బిజేపి అద్యక్షులు అబిరుచి మధు హాజరై విద్యార్థుల చేత గౌరవ వందనము స్వీకరించారు. ఈసందర్బముగా అబిరుచి మధు మాట్లాడుతూ 1852లో ఈ గీతాన్ని స్వర్గీయ బతిన్‌చటర్జి రచించారని చెప్పారు.అయితే మన బారతీయులు దీనిని 1857లో జాతీయ గీతముగా గుర్తించారని చెప్పారు. ఈ గీతము స్వాతంత్ర ఉద్యముతో ఎంతో స్పూర్థి నిచ్చిందని చెప్పారు. ఈ గీతము అలపిస్తే మనస్సు పులకరిస్తుందని చెప్పారు.

# అడవిలోకి వెళ్తే కేసులు నమోదుచేస్తాం

**– అటవీ రేంజ్ అధికారి**



**మహానంది, నవంబరు 7, ప్రభాతవార్తః**
అనుమతులు లేకుండా అడవిలోకి వెళ్తే కేసులు నమోదుచేస్తామని ఫారెస్టు రేంజ్ అధికారి జడెన్ జా తెలిపారు. శుక్రవారం మహానంది గ్రామంలో దండోర ద్వారా ప్రజలకు తెలిపారు. అడవిలో లబించే ఎదురు కలపను తరలించడం అడవి జంతువులను వేటాడం నేరమన్నారు. అడిజంతువును వేటాడి మాంసాన్ని విక్రయించినా కొనుగోలు చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో డి ఆర్ ఓ హైమావతి, ఎఫ్‌బిఓ రాణా ప్రతాప్, తతితరులు పాల్గొన్నారు.